శనివారం 7 సెప్టెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## పనులు వేగవంతం

- టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు సీఎం ఆదేశం
- క్షేత్రస్థాయి పనులను వివరించిన అధికారులు

2

# సమస్యలున్నా.. సర్వశక్తులూ ఒడ్డుతున్నాం!

- బుడమేరు గండి పూడ్చడమే పెద్ద టాస్క్
- అందుకు, ఆర్మీ సైతం రంగంలోకి దిగింది
- ప్రజాభిప్రాయం ఆధారంగా మరింత మెరుగైన సేవ
- 7,100 మందితో భారీగా పారిశుద్ధ్య పనుల నిర్వహణ
- అంటువ్యాధులు ప్రబలకుండా సకల జాగ్రత్తలు
- ఉచితంగా బస్సు సర్వీసులనూ నడుపుతున్నాం
- డిజిటల్ సాధికారతను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

- వివరాలు 2 లో..



## సంక్షోభాన్నే అవకాశంగా..

- టెక్నాలజీతో అనుసంధానమై ముందుకెళ్దాం
- అన్ని కుటుంబాలకూ నిత్యావసరాల పంపిణీ
- 'ఫ్లడ్ ప్యాకేజీ'ని గట్టిగా అడిగి తీసుకోండి..
- బుడమేరుపై గత పాలకుల నిర్లక్ష్యమే ముంచేసింది
- అయినా.. తప్పు చేసినవారిలో బాధ లేదు..
- బాధితులకు సాయమందించడం సమష్టి బాధ్యత
- విపత్తుల పాల్పడకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు
- విజయవాడను అద్భుతంగా తయారుచేసుకుందాం
- ఇందుకు మాస్టర్ ప్లాన్ తయారుచేసి అమలుచేస్తాం
- ప్రజలే దేవుళ్లుగా ప్రజాసేవకు అంకితమవుతాం
- మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

3 లో



## ధైర్యంగా ఉండండి!

- బాధిత రైతులకు కేంద్రమంత్రి చౌహాన్ పిలుపు
- కేంద్ర, రాష్ట్రాలు అండగా ఉంటాయని హామీ
- పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించా..
- కేంద్రానికి నివేదించి సాయం చేస్తామన్న మంత్రి
- చౌహాన్ ముందు గోడు వెళ్లబోసుకున్న బాధిత రైతులు

10

## పొలిటికల్ పెన్‌కౌంటర్



వరద ప్రజల కష్టాలను కనీసం పట్టించుకోని వైసీపీ.. కూటమి సర్కారుపై బురద జల్లడం సిగ్గుచేటు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదంటూ ఆర్‌కె రోజా చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ నిస్సిగ్గుతనానికి నిదర్శనం. రాష్ట్రమంతా జగన్ జాగీరన్నట్టు వ్యాఖ్యానించి రోజా తన అజ్ఞానాన్ని బయటపెట్టుకుంది.

ఓడగానె.. ఊరుదాటి
చెక్కేసిన రోజమ్మా..!
కూటమిపై బురదజల్లు
పాచి పాట లేలమ్మా...!?

వాహనాలు, ఆస్పత్రులు
జనం సొమ్ము తెలియదా..!
జగను సొమ్ము పెట్టినట్టు....
పిచ్చి పలుకు తగదుగా..!!

వరద జనం కష్టాలపై
యేదున్నది మానవత్వం?
వైఛీపీ.. పిశాచాల..
ఏడ్పుగదా.. వెనుతాపం!!

రాష్ట్రమంత జగను ఆస్తి
అన్నట్టుగా మాటలేల..
దొరికినంత దోచేసి..
కపట ప్రేమ చూపనేల..!!

-మహాదేవ

## యుద్ధప్రాతిపదికన గండ్ల పూడ్చివేత



- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేష్ పర్యవేక్షణ
- క్షేత్రస్థాయిలో మంత్రి రామానాయుడు సమన్వయం
- రెండు గండ్లు పూడ్చివేత
- మూడోగండి పనులకు రంగంలోకి సైన్యం
- నేటికల్లా పూర్తయ్యే అవకాశం
- నేడు వినాయక చవితిరోజు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే మంత్రి లోకేష్

5 లో

## అధికార మదంతోనే టీడీపీ కార్యాలయంపై దాడి

- జగన్‌రెడ్డి, సజ్జల, ఇంటెలిజెన్స్ పాత్రపై నిగ్గు తేల్చాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



- వివరాలు 11 లో..



## గురువుల గౌరవాన్ని పెంచేలా మంత్రి లోకేష్ కీలక నిర్ణయం

- అధికారికంగా గురుపూజోత్సవం
- నిర్వహణకు నిధులు విడుదల

- వివరాలు 11 లో..

## వరద బాధల నుంచి ప్రజలు త్వరగా కోలుకోవాలి... ఆ దిశగా ప్రభుత్వ కార్యాచరణ



- వరద ప్రభావిత గ్రామాల్లో శరవేగంగా పారిశుద్ధ్య పనులు
- విధుల్లో 760 బృందాలు, 3702 మంది కార్మికులు
- అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

9 లో

## ప్రతి బాధిత కుటుంబానికీ సరుకుల కిట్లు

- రేషన్, ఆధార్ కార్డులు లేకున్నా పంపిణీ
- ఆపత్కాలంలో ప్రజలకు అండగా ప్రభుత్వం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్
- వరద ప్రాంతాల్లో నిత్యావసరాల సరఫరా ప్రారంభం



12

# సమస్యలున్నా..

# సర్వశక్తులూ ఒడ్డుతున్నాం!

- బుడమేరు గండి పూడ్చడమే పెద్ద టాస్క్
- అందుకు, ఆర్మీ సైతం రంగంలోకి దిగింది
- ప్రజాభిప్రాయం ఆధారంగా మరింత మెరుగైన సేవ
- 7,100 మందితో భారీగా పారిశుద్ధ్య పనుల నిర్వహణ
- అంటువ్యాధులు ప్రబలకుండా సకల జాగ్రత్తలు
- ఉచితంగా బస్సు సర్వీసులనూ నడుపుతున్నాం
- డిజిటల్ సాధికారతను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు




అమరావతి (చైతన్య రథం): సంక్షోభాలను, సవాళ్లను అవకాశంగా మలచుకుని ముందుకెళ్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం రాత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. 'ఈ రోజు మధ్యాహ్నం ఏరియల్ సర్వే నిర్వహించాను. మొదట కొల్లేరు వరకు, తర్వాత బుడమేరుకు వచ్చాను. తర్వాత నేరుగా కృష్ణానదిని సముద్రం నుంచి ఇక్కడివరకు మొత్తం పరిశీలించాను. బుడమేరులో గండ్లు పూడ్చివేత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నేను ఇన్‌స్పెక్షన్ చేసిన బుడమేరు వంతెన, మధురానగర్‌లో ఎక్కడెక్కడ అడ్డంకులు ఉన్నాయో మొత్తం తొలగించమని స్పష్టమైన ఆదేశాలిచ్చాను. ప్రధానంగా బుడమేరు గండి పూడ్చాలి. పల్లపు ప్రాంతాలకు చేరిన నీటిని బయటకు పంపాలి. అప్పుడే మేము చేసిన పనికి సార్థకత ఉంటుంది. ఇప్పటికి రెండు గండ్లు పూడ్చాం. మిగిలిన గండివల్ల 40 నుంచి 50 శాతం నీళ్లు వస్తోన్న పరిస్థితి. నిన్న 9వేల క్యూసెక్కుల నీరు రావడంతో కొన్ని ప్రాంతాల్లో ముంపు మట్టం పెరిగింది. ఇప్పుడు మళ్లీ తగ్గింది. దాదాపు 3.5 వేల క్యూసెక్కులు వస్తోంది. తెల్లవారేలోగా గండిని పూడ్చనున్నాం. కష్టమే అయినా, దీనికోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నాం. ఒక మంత్రి అదేపనిపై ఉన్నారు. ఆర్మీ సైతం ఈ పనిని కొత్తగా ఫీలవుతుంది. అయినా మనతో కలిసి పనిని పూర్తిచేస్తామని అంటున్నారు. ఎక్కడా క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షం పడకపోవడం అదృష్టం. ప్రస్తుతానికి ఇన్‌ఫ్లోస్ రావని నమ్మకం. ఏదేమైనా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూ ముందుకెళ్తున్నాం' అని చంద్రబాబు వివరించారు.

ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెరుగైన సేవలు

'ఐవీఆర్ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాం. అర్బన్ ఏరియాలోని 149 సచివాలయాలు, రూరల్ ప్రాంతంలోని 30 సచివాలయాల పరిధిలోని ఇన్‌ఛార్జ్‌లకు ఫీడ్‌బ్యాక్ ద్వారా వచ్చిన సమాచారాన్ని పంపించి, తగిన చర్యలు తీసుకోమంటున్నాం. చివరిమైలు వరకూ రీచ్ కావడానికి ఏమేమి చేయాలో అన్నీ చేస్తాం. 76.2శాతం మంది శానిటేషన్ బాగా జరిగిందని చెప్పారు. మీ ప్రాంతంలో నీళ్లున్నాయా అని అడిగితే.. 62 శాతం ఉన్నాయనే చెప్పారు. మెడికల్ క్యాంపులు సేవలందిస్తున్నాయా? అని అడిగితే 76 శాతం మంది పనిచేస్తున్నాయని చెప్పారు. మరోవైపు ఆహార నాణ్యత బాగుందా? అన్న ప్రశ్నకు 80 శాతం మంది బాగుందని చెప్పారు. ఎక్కడైనా క్వాలిటీ బాగోలేకపోతే బాగా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటున్నాం'మని సీఎం చంద్రబాబు వివరించారు.

శుక్రవారం 3,12,300 ఆహార ప్యాకెట్లు, 11,54,000 నీళ్లబాటిళ్లు, 4,51,000 పాల ప్యాకెట్లు, 5.70 లక్షల బిస్కట్ ప్యాకెట్లు, 74 వేల క్యాండిళ్లు, 50 వేల అగ్గిపెట్టెలు పంపిణీ చేశాం. అదేవిధంగా 284 ట్యాంకర్లు పనిచేస్తున్నాయి. ఇవి 400 ట్రిప్పులు తిరిగాయి. మరో 24 ట్యాంకర్లు శానిటేషన్‌కు పనిచేస్తున్నాయి. 1,29,000 నీటి కనెక్షన్లలో 1,16,803 కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. పంపుల్లో ఇబ్బందుల వల్ల 12,197 కనెక్షన్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.

యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్యం..

7,100 మంది శానిటేషన్ వర్కర్లు రేయింబవళ్లు పనిచేస్తున్నారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 12 వేల 46 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను తొలగించారని, 458 కి.మీ.మేర రోడ్లను శుభ్రం చేశారన్నారు. 110 ఫైర్ ఇంజిన్లు పనిచేస్తున్నాయని, ఇప్పటికి 10 వేల ఇళ్లను శుభ్రం చేశాయన్నారు. రాత్రికి 15 వేలు ఇళ్లను శుభ్రపరుస్తామన్నారు. అలాగే, ఇళ్లదగ్గరేవుంటే ఆలోచనలతో మానసికంగా ఆందోళన ఉంటుంది కనుక, బయటికెళ్లి చిన్నచిన్న పనులు చేసుకోవడానికి, ఆందోళన తగ్గించడానికి వీలుగా ఉచిత బస్సు సర్వీసులను నడుపుతున్నామన్నారు. టెలీ కమ్యూనికేషన్‌కు సంబంధించి 15 తప్ప మిగిలిన అన్ని సైట్లు క్లియర్ అయ్యాయని, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మెకానిక్.. ఇలా వివిధ సేవలు అవసరమయ్యేవారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆయా సేవలు అందుబాటులో ఉండేలా చేయడం జరుగుతుందని వివరించారు.

> బుడమేరులో గండ్లు పూడ్చివేత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నేను ఇన్‌స్పెక్షన్ చేసిన బుడమేరు వంతెన, మధురానగర్‌లో ఎక్కడెక్కడ అడ్డంకులు ఉన్నాయో మొత్తం తొలగించమని స్పష్టమైన ఆదేశాలిచ్చాను. ప్రధానంగా బుడమేరు గండి పూడ్చాలి. పల్లపు ప్రాంతాలకు చేరిన నీటిని బయటకు పంపాలి. అప్పుడే మేము చేసిన పనికి సార్థకత ఉంటుంది. ఇప్పటికి రెండు గండ్లు పూడ్చాం. మిగిలిన గండివల్ల 40 నుంచి 50 శాతం నీళ్లు వస్తోన్న పరిస్థితి. నిన్న 9వేల క్యూసెక్కుల నీరు రావడంతో కొన్ని ప్రాంతాల్లో ముంపు మట్టం పెరిగింది. ఇప్పుడు మళ్లీ తగ్గింది. దాదాపు 3.5 వేల క్యూసెక్కులు వస్తోంది. తెల్లవారేలోగా గండిని పూడ్చనున్నాం. కష్టమే అయినా, దీనికోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నాం.

అర్బన్ కంపెనీతో ఇప్పటికే మాట్లాడామని, రేట్లు కూడా రేషనలైజ్ చేస్తున్నామన్నారు. 'సర్వీస్ ప్రొవైడర్లకు రేటింగ్ కూడా ఉంటుంది. సంక్షోభాన్ని కూడా అవకాశంగా తీసుకొని నైపుణ్యమైన పనివారిని అందుబాటులో ఉంచడం, సరైన శిక్షణ ఇవ్వడం, ఉపాధి సృష్టికి యోచన చేస్తున్నామన్నారు. ఇందుకోసమే డిజిటల్ సాధికారతను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. సెల్‌ఫోన్‌ను ఉపయోగించుకొని ఇంటిదగ్గరే ఉండి ఏయే సేవలు పొందొచ్చు? అవసరమైన ప్రొడక్ట్‌లను ఎలా పొందొచ్చు? మీరు ఉత్పత్తి చేసే ఉత్పత్తులకు ఎలా మార్కెటింగ్ చేసుకోవచ్చు? ఇలాంటివన్నీ నేర్పించడం కోసం పెద్దఎత్తున డిజిటల్ ఎంపవర్‌మెంట్‌కు వెళు న్నామన్నారు. ప్రతి వార్డులో ఇద్దరు ముగ్గురిని లేదంటే అయిదారుగురిని పెట్టి శిక్షణ ఇప్పిస్తామని, శిక్షణ ఫలితాల ఆధారంగా సక్సెస్ రేటునుబట్టి గౌరవ వేతనం ఇస్తామన్నారు. ఇదికూడా ఇంటిదగ్గర కూర్చొని పది రూపాయలు సంపాదించుకునే మార్గం. దీనివల్ల ఎకానమీలో బాగా మార్పులు రాబోతున్నాయని చంద్రబాబు వివరించారు.

# పనులు వేగవంతం

విజయవాడ (చైతన్యరథం): వరద సహాయక చర్యలపై శుక్రవారం ఆరో రోజూ మంత్రు లు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భం గా వరద ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను అధికారులు వివరించారు. ఫైరింజ న్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్లలో క్లీనింగ్‌ను మరింత వేగవంతం చేయాలని సీఎం వారికి సూచించారు. బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత పనుల పురోగతిని అడిగి తెలుసు కు న్నారు. గండ్ల పూడ్చి వేత కార్యక్రమంలో భారత ఆర్మీకి చెందిన ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ విభాగం రంగంలోకి దిగిందని, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి ఇప్పటికే రెండు గండ్లు పూడ్చినట్టు అధికారులు వివరించారు. అత్యంత క్లిష్టంగా ఉన్న మూడో గండి పూడ్చివేత పనులను వేగంగా చేస్తున్నట్టు తెలిపారు. అన్ని విభాగాల సమన్వయంతో మూడో గండి పూడ్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. కరెంట్ సరఫరా, టెలిఫోన్ సిగ్నల్స్

## టెలికాన్ఫరెన్స్‌లో సీఎం ఆదేశం

పునరుద్ధరణ, ట్యాంకర్లతో తాగునీటి సరఫరా వివరాలు తెలుసుకున్నారు. నిత్యావసరాలతో కూడిన ఆరు వస్తువుల పంపిణీపై సమీక్షించారు. ఇప్ప టికే ప్యాకింగ్ పూర్తి చేసి బాధితులకు అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. ఇళ్లల్లో వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి టెక్నీషి యన్లను పిలిపించాలని సీఎం సూచించారు. అవసరమైతే కొంత పారితోషికం ఇచ్చి అయి నా మెకానిక్‌లను, టెక్నీషియన్లను ఇతర ప్రాంతాల నుంచి తీసుకురావాలని తెలిపారు. ఇదిలావుంటే, బుడమేరు కట్ట తెగిన ప్రాంతాన్ని హెలికాప్టర్‌లో ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. బుడమేరు ఏ ఏ ప్రాంతాల నుంచి ప్రవహించి కొల్లేరు సరస్సులో



కలుస్తుందో పరిశీలించారు. ఎక్కడెక్కడ ఆక్రమణలకు గురైందో నిశితంగా పరిశీలించారు. బుడమేరుకు పడిన గండ్లు, పూడ్చివేత పనులను అడిగి తెలుసుకున్నారు. కొల్లేరు చుట్టూ ఉన్న గ్రామాల పరిస్థితి, ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణానది ప్రవాహం తీరును పరిశీలించారు.

చైతన్యరథం

# సంక్షోభాన్నే అవకాశంగా..

ఇదే సందర్భంలో ఒక పెట్టెలోని సారాంశం:

బుడమేరుకు గండ్లుపడే ప్రమాద ప్రాంతాలను గుర్తించి. అప్పుడే సరిచేసివుంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. అయినా తప్పుచేసిన వారిలో బాధ లేదు. బుడమేరు మొత్తం కబ్జాలు జరిగాయి. ఇవన్నీ కలిపి విజయవాడలో ఉన్నవారికి శాపంలా మారాయి. సర్వంకోల్పోయి చిక్కుల్లో ఉన్నవారికి ఏవిధంగా సాయపడాలా అనేదానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాం. ఈరోజు నేను వెళ్లినపుడు చూస్తే ఇక్కడ తెలుగుదేశం, ఎన్‌డీఏ ప్రభుత్వం ఉందన్న ఒక నమ్మకం వారి ముఖాల్లో కనిపిస్తుంది. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. నేను, పవన్ కళ్యాణ్, బీజేపీ.. ఈ ముగ్గురూ ఈరోజు ఇక్కడ పనిచేస్తున్నారని చెబుతున్నారు. ఒక విశ్వాసముంది.. ఒక నమ్మకముంది అని చెబుతున్నారు.




- టెక్నాలజీతో అనుసంధానమై ముందుకెళ్దాం
- అన్ని కుటుంబాలకూ నిత్యావసరాల పంపిణీ
- 'ఫ్లడ్ ప్యాకేజీ'ని గట్టిగా అడిగి తీసుకోండి..
- బుడమేరుపై గత పాలకుల నిర్లక్ష్యమే ముంచేసింది
- అయినా.. తప్పు చేసినవారిలో బాధ లేదు..
- బాధితులకు సాయమందించడం సమష్టి బాధ్యత
- విపత్తుల పాల్పడకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు
- విజయవాడను అద్భుతంగా తయారుచేసుకుందాం
- ఇందుకు మాస్టర్ ప్లాన్ తయారుచేసి అమలుచేస్తాం
- ప్రజలే దేవుళ్లుగా ప్రజాసేవకు అంకితమవుతాం
- మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): భారీ వరదలతో తలెత్తిన సంక్షోభాన్ని అవకాశంగా మలచుకునే ఆలోచనలతో ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వరద నీటిలో ఇళ్లను చేరే అవకాశం లేనపుడు.. బాధితుల ఆకలి తీర్చేందుకు తొలిసారి డ్రోన్లతో ఆహారాన్ని అందించాం. అంటే, మనిషి వెళ్లలేని చోటుకు డ్రోన్ వెళ్లగలిగింది. దీన్ని ఇంకా సాధన చేస్తే చాలా రిమోట్ ప్లేస్ నుంచే సమస్యను పరిష్కరించుకునే పరిస్థితి వస్తుంది. కష్టంలో ఉన్నానని ఎవరైనా ఫోన్ చేస్తే జీపీఎస్, ప్రోగ్రామింగ్ ద్వారా అక్కడికి డ్రోన్‌ను చేర్చి వారి కష్టాన్ని తీర్చే పరిస్థితి కలగొచ్చు. ఇలాంటి అనేక మార్పులు యోచన చేస్తున్నాం. ఒక్క డ్రోనే కాదు.. ఒక సీసీ టీవీ కెమెరా, ఒక సెల్‌ఫోన్.. ఈ మూడూ ఉపయోగించుకొని వాటిని కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్, అనలిటిక్స్‌తో అనుసంధానించి సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా ముందుకుపోతున్నాం. అంటే, సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుంటున్నామన్న మాట అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఆరవరోజు వరద ప్రాంతాల పర్యటన, ఏరియల్ సర్వే అనంతరం శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడారు.

ప్రతి కుటుంబానికి ఈరోజునుంచి మూడురోజుల్లో నూరుశాతం నిత్యావసర సరుకులు అందివ్వనున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో చక్కెర, లీటరు పామాయిల్, రెండు కిలోల ఉల్లిపాయలు, రెండు కిలోల బంగాళాదుంపలు.. ఇలా ఆరు సరుకులతో ప్యాకేజీ ఇస్తున్నామన్నారు. 'ఇక్కడ చిన్నా పెద్దా అనే వ్యత్యాసం చూడటం లేదు. పేద, ధనిక అనేదాన్ని చూడటం లేదు. వరదలు అందరినీ సమానంగా చూశాయి. అందుకే ప్యాకేజీని అందరికీ వర్తించేలా చూస్తున్నాం. ప్యాకేజీ సమాచారాన్ని.. ప్యాకేజీ కింద ఏమేం వస్తువులు ఇస్తున్నామో తెలియజేస్తూ నా పేరుమీద అందరికీ వాట్సాప్ మెసేజ్‌లు పంపుతా. ప్రజలకు ఒకటే చెబుతున్నా. ప్యాకేజీలో ఏయే వస్తువులు ఉన్నాయో అవన్నీ తీసుకునే హక్కు మీకుంది. గట్టిగా అడిగి తీసుకోమని చెబుతున్నా అన్నారు.

నిత్యావసరాల ప్యాకేజీ అందేవరకు ఆహార పంపిణీ జరుగుతుందన్నారు. మీకు ఫుడ్ అవసరమా? అని మేము అడగబోతున్నాం. మీరిచ్చే సమాధానాన్నిబట్టి సరఫరా చేస్తాం. ప్యాకేజీ ఇచ్చిన రోజు డ్రై ఫుడ్ కింద 150 గ్రాముల నూడిల్స్, ఆరు ఆపిల్స్, ఆరు బిస్కట్ ప్యాకెట్లు, 6 లీటర్ల నీరు, 2 లీటర్ల పాలు అందిస్తాం. ఆ తర్వాత కుక్ ఫుడ్‌ని నిలిపేస్తాం. వారికివారు వంట చేసుకునే పరిస్థితి వస్తుంది. మిగిలిన సర్వీసులు ఏమేంకావాలో అవి అందిస్తాం. శానిటేషన్ చేసి ఎక్కడా అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు అన్ని ఇళ్లు, రోడ్లు క్లీన్ చేసే బాధ్యత తీసుకుంటున్నాం. డ్రెయిన్లు క్లీన్ చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రభుత్వం ఎన్ని ఇచ్చినా కూరగాయలు విషయంలో రేట్లు బాగా పెంచేసే పరిస్థితికి కనిపిస్తోంది. అందుకే రూ.2, రూ.5, రూ.10లకు కూరగాయలు అందజేస్తాం. ఏది తీసుకున్నా ఈ మూడు కాంబినేషన్‌లోనే ఉంటాయి. ఈరోజు 40 మెట్రిక్ టన్నుల కూరగాయలు తెచ్చాం. రేపు వీలైతే ఇంకా పెంచుతాం. సర్వస్వం కోల్పోయి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. బట్టలు కూడా లేని పరిస్థితి. ప్రతి ఒక్క ఇంట్లో పుస్తకాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మోటారు వాహనాలు వంటివి పోయాయి. ఈ సమస్యను ఎలా అధిగమించాలో ఆలోచిస్తున్నామని చంద్రబాబు వివరించారు.

తప్పు చేసిన వారిలో బాధ లేదు..

ఇదిలావుంటే, బుడమేరుకు గండ్లుపడే ప్రమాద ప్రాంతాలను గుర్తించి, అప్పుడే సరిచేసివుంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. అయినా తప్పుచేసిన వారిలో బాధ లేదు. బుడమేరు మొత్తం కబ్జాలు జరిగాయి. ఇవన్నీ కలిపి విజయవాడలో ఉన్నవారికి శాపంలా మారాయి. సర్వంకోల్పోయి చిక్కుల్లో ఉన్నవారికి ఏవిధంగా సాయపడాలా అనేదానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాం. ఈరోజు నేను వెళ్లినపుడు చూస్తే ఇక్కడ తెలుగుదేశం, ఎన్‌డీఏ ప్రభుత్వం ఉందన్న ఒక నమ్మకం వారి ముఖాల్లో కనిపిస్తుంది. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. నేను, పవన్ కళ్యాణ్, బీజేపీ.. ఈ ముగ్గురూ ఈరోజు ఇక్కడ పనిచేస్తున్నారని చెబుతున్నారు. ఒక విశ్వాసముంది.. ఒక నమ్మకముంది అని చెబుతున్నారు. ఇంకోపక్క చూస్తే ఖజానా ఖాళీగా ఉంది. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నాయి. ఎఫ్‌ఆర్‌బీఎం కూడా పర్మిట్ చేసే పరిస్థితి లేదు. అయినా సర్వశక్తులూ ఒడ్డుతున్నా. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా కన్విన్స్ చేస్తున్నాం. సహాయం కోసం మొదటి రిపోర్టు రేపు ఉదయం వారికి పంపించి రిలీజ్ చేస్తామని చంద్రబాబు చెప్పారు.

సాయమందించడం సమష్టి బాధ్యత

రాష్ట్రంలో, బయట ఉన్నవారిని.. నాపైన, ఇక్కడి ప్రజలపై అభిమానమున్న వారిని ఒకటే కోరుతున్నా. మీరు కూడా మీ సీఎస్ఆర్‌గానీ.. సొంత డబ్బులు ఉపయోగించి.. ప్రతి ఒక్కరూ ఎంతవరకు చేయగలుగుతారో అంతవరకు సాయం చేయాలని కోరుతున్నా. పెద్దఎత్తున విరాళాలు ఇస్తున్నారు. ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వ్యక్తులు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు.. ఇలా ప్రతి ఒక్కరూ సాయం చేసేందుకు ముందుకొస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా ముందుకు రావాలి. సమాజం పట్ల బాధ్యతకలిగిన ప్రతిఒక్కరూ ముందుకురావాలని కోరుతున్నా. మీరు చేయగలిగింది చేయమని కోరుతున్నా. ప్రతి ఒక్క ఇల్లూ నిలదొక్కుకోవాలంటే ఏమిచేయాలి? వ్యాపారస్థులు మళ్లీ నిలదొక్కుకోవాలంటే ఏంచేయాలి? అనే దాన్ని ఆలోచిస్తున్నాం. ఇందుకు బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నాం. రుణాలు రీషెడ్యూల్ చేసే విషయంపైనా వర్క్ చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఆపదలో ఉన్నవారిని అందరం కలిసి ఆదుకోవాల్సిన అవసరముందని, బీమా కట్టిన ప్రతి ఒక్కరికీ సెటిల్‌మెంట్‌ను ఫాస్ట్ ట్రాక్‌లో చేస్తున్నామన్నారు. క్వొరీలు పెట్టకుండా అవసరమైతే ప్రభుత్వం నుంచి ఏమైనా క్లియరెన్స్‌లు ఇవ్వాలంటే ఇవ్వడం, సర్టిఫికెట్లు ఏమైనా అవసరమైతే ఇస్తామని బాబు ప్రకటించారు.

విపత్తుల పాల్పడకుండా జాగ్రత్తలు..

మళ్లీ విజయవాడలో భవిష్యత్తులో ఇలాంటి విపత్తు రాకుండా ఉండాలంటే ఏమేం చేయాలో అన్నీ చేస్తాం. హుద్‌హుద్ సమయంలో విశాఖ తరహాలోనే విజయవాడను కూడా వరదలకు ముందు.. వరదలకు తర్వాత అని మాట్లాడుకునేలా తయారు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ప్రజలందరినీ ఒకటే కోరుతున్నాం. ఇది రాజధానిలో భాగం. ఇక్కడ ఎలాంటి విపత్తు వచ్చినా ఎలాంటి నష్టం రాకుండా చూసుకునే బాధ్యత అందరిపైనా ఉంది. దీనికి కూడా ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి అమలుచేస్తాం. ప్రకాశం బ్యారేజీని 15 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ చేసేలా మెరుగుపరిచే విషయమై ఆలోచిస్తున్నాం. ప్రాజెక్టును మెరుగుపరచడంపై కేంద్రంతో కూడా మాట్లాడుతున్నానని చంద్రబాబు అన్నారు. ప్రజలే దేవుళ్లుగా ప్రజాసేవకు అంకితం

శనివారం వినాయకచవితి జరుపుకుంటూనే ప్రజలకు సేవచేద్దాం. ప్రజలే దేవుళ్లుగా భావించి ప్రజాసేవకు అంకితమవుతామని చంద్రబాబు అన్నారు. కలెక్టరేట్‌లోనే వినాయకచవితిని జరుపుకుందామని, దీన్ని భగవంతుడు ఆశీర్వదిస్తాడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

వరద ప్రభావిత ప్రాంతాలలో నిత్యావసరాల ప్యాకేజీలను పంపిణీ చేసేందుకు విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డునుంచి బయలుదేరేందుకు సిద్ధమైన వాహనాలు. మొత్తం 1200 వాహనాలు ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ-పోస్ విధానంలో వీటిని పంపిణీ చేయనున్నారు. రేషన్ కార్డు లేనివారికి ఆధార్ కార్డు ఆధారంగా సరుకులు పంపిణీ చేస్తారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో 'ఫ్లడ్ ప్యాకేజీ'ని పంపిణీ చేయనున్నారు.












వరద ప్రభావిత ప్రాంతమైన మధురానగర్‌లో ముంపు బాధితులను పలకరిస్తున్న సీఎం చంద్రబాబు. అక్కడి వరద సహాయక చర్యలు పరివేక్షించిన అనంతరం సింగ్‌నగర్‌కు చేరుకున్నారు. వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్







విజయవాడ పరిసరాల్లోని వరద ముంపు ప్రాంతాల్లో ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం ఏరియల్ సర్వే చేపట్టారు. బుడమేరు డ్రెయిన్, కొల్లేరు ప్రాంతాలను పరిశీలించారు. బుడమేరు ప్రవాహాలు, ముంపు, గండ్లుపడిన ప్రాంతాల పరిశీలన చేపట్టారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నది ప్రవాహాన్ని సీఎం పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు, ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలన్నీ పరిశీలించానని వెల్లడించారు. 'ప్రస్తుతం పైనుంచి ప్రవాహం రావడం లేదు. ముంపు ప్రాంతాల్లో క్రమంగా నీరు తగ్గుతోంది. ముందు బుడమేరు గండ్లు పూడ్చాలి. అదే మా లక్ష్యం. బుడమేరు మూడో గండిని పూడ్చేందుకు సైన్యం సైతం రంగంలోకి దిగింది. మూడో గండిని ఇవాళ రాత్రికి పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డుతున్నాం' అని చంద్రబాబు మీడియాకు వెల్లడించారు.



కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శుక్రవారం వరద ముంపునకు గురైన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలంలోని కేసరపల్లిలో బుడమేరు వరద నీటిలో మునిగిన వరి పంటలను పరిశీలించి బాధిత రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతుల ఆవేదనను ఓపిగ్గా ఆలకించిన మంత్రి, రైతులను అక్కున చేర్చుకుని ధైర్యం చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను అన్నివిధాలా ఆదుకుంటాయని, ఈ విషయంలో రైతులు భయపడాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు.





చైతన్యరథం

# యుద్ధప్రాతిపదికన గండ్ల పూడ్చివేత



- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేష్ పర్యవేక్షణ
- క్షేత్రస్థాయిలో మంత్రి రామానాయుడు సమన్వయం
- రెండు గండ్లు పూడ్చివేత
- మూడోగండి పనులకు రంగంలోకి సైన్యం
- నేటికల్లా పూర్తయ్యే అవకాశం
- నేడు వినాయక చవితిరోజు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే మంత్రి లోకేష్

విజయవాడ(చైతన్యరథం): మంత్రులు లోకేష్, నిమ్మల రామానాయుడు పర్యవేక్షణలో బుడమేరు మూడో గండి పూడ్చివేత పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేష్ పర్యవేక్షిస్తుండగా క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సమన్వయంతో రేయింబవళ్ళు శ్రమించి గురువారం రాత్రికి రెండు గండ్లు పూడ్చివేశారు. మూడోగండి పూడ్చివేత పనులు మొదలయ్యాయి. ఫ్లడ్‌లైట్ల వెలుగులో రాత్రివేళ కూడా పనులను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కాగా శనివారం వినాయక చవితి నాడు కూడా విజయవాడ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వరద బాధితుల సహాయ కార్యక్రమాలు, బుడమేరు గండి పూడ్చవేత పనులను మంత్రి లోకేష్ పర్యవేక్షించనున్నారు.

మరోపక్క వరద తగ్గడంతో విజయవాడ నగరంలో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ జోరుగా సాగుతోంది.

బుడమేరు గండ్ల పూడ్చివేత పనులపై సీఎం చంద్రబాబు నిరంతరం సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు మంత్రులు లోకేష్, రామానాయుడు, అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం ఏరియల్ సర్వే ద్వారా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. వాతావరణం అనుకూలిస్తే శనివారం నాటికి మూడో గండి పూడ్చివేత పనులు పూర్తి చేస్తామని రామానాయుడు తెలిపారు.

బుడమేరుకు భారీస్థాయిలో ఏర్పడిన మూడవ గండి పూడ్చివేత పనులను డ్రోన్ లైవ్ ద్వారా సూచనలు ఇస్తూ మంత్రి లోకేష్ పర్యవేక్షిస్తున్నారు. గండ్ల పూడ్చివేత పురోగతిపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ లతో కలిసి లోకేష్ శుక్రవారం సమీక్షించారు. ఏకకాలంలో గండికి రెండువైపుల నుంచి పూడ్చివేత పనులు జరుగుతున్నాయి. అప్రోచ్ రోడ్డు వేయడంతోపాటు పొదలు తొలగించడంతో రెండో వైపు నుంచి కూడా పనులు ప్రారంభమయ్యాయి. 24 గంటల్లో 3వ గండి పూడ్చివేత కూడా పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ గండ్ల ద్వారా 30 నుంచి 40వేల క్యూసెక్కుల వరదనీరు ప్రవహించి విజయవాడలోని రాయనపాడు, అజిత్‌సింగ్ నగర్, తదితర ప్రాంతాలను ముంచెత్తింది.

## రంగంలోకి దిగిన ఆర్మీ

యుద్ధప్రాతిపదికన బుడమేరు గండ్లు పూడ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుండగా సైన్యం కూడా రంగంలోకి దిగింది. గండ్ల వద్ద సమస్య పరిష్కరించేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. బుడమేరు గండ్లను గేబియాన్ బుట్టల (ఇనుప చువ్వలతో బుట్టలా చేసి దానిని పెద్ద రాళ్లు, ఇసుక బస్తాలతో నింపుతారు) ద్వారా పూడ్చాలని నిర్ణయించినట్లు సైన్యం వెల్లడించింది. మూడో గండి 80 నుంచి 100 మీటర్లు ఉంది. దీనిని గేబియాన్ బుట్టలతో పూడ్చుతాం. మొదట గేబియాన్ బుట్టలు పేర్చి.. తర్వాత రాళ్లు వేస్తాం. బుట్టలను పటిష్టం చేసేందుకు 4 మీటర్ల వరకు రక్షితకట్ట నిర్మిస్తాం. గేబియాన్ బుట్టల తయారీ స్థానికంగా జరుగుతోంది. ఇసుక సంచులతో నింపి హెస్కో బుట్టలు కూడా వాడతాం. గండ్లను పూడ్చేందుకు ఆర్మీ హెచ్ఎడీఆర్ బృందం పనిచేస్తోందని ఆర్మీ అధికారులు తెలిపారు. మరోవైపు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గరుండి బుడమేరు మూడో గండి పూడ్చివేత పనులు పర్యవేక్షిస్తున్నారు.









చైతన్యరథం

# దాతృత్వం చాటుకుంటున్న ప్రముఖులు

## - వెల్లువలా విరాళాలు - సీఎం చంద్రబాబుకు అందజేత



విజయవాడ(చైతన్యరథం): సీఎం సహాయ నిధికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. వరద బాధితులకు సహాయం అందిం చేందుకు ముందుకు రావాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపునకు దాతల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును శుక్రవారం రాజకీయ పార్టీల నేతలు, పలు వ్యాపార సంస్థల అధినేతలు, ఉద్యోగులు, ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులు కలిసి విరాళాలను చెక్కు నగదు రూపంలో అందించారు. విరాళాలు అందించిన వారిలో....

1. కాటూరి సుబ్బారావు రూ.10 కోట్లు
2. జాస్తి సుధా అండ్ వెంకట్ ఫ్యామిలీ రూ.5కోట్లు
3. శ్రీచైతన్య, శ్రీకళ్యాణ చక్రవర్తి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ రూ.2 కోట్లు
4. విట్ ఛాన్సలర్ డా.విశ్వనాథమ్ రూ.1 కోటి 57 లక్షల 50 వేలు
5. మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు రూ.1 కోటి
6. రవికుమార్ రెడ్డి, బపేశ్వరరావు (సుజలాన్ అండ్ యాక్సిస్ ఎనర్జీ) రూ.1 కోటి
7. సీఎం రాజేష్, సీఎం రిత్విక్ రూ.1 కోటి.
8. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రూ.50 లక్షలు
9. విజయవాడ క్లబ్ తరపున సెక్రటరీ పి.చంద్రశేఖర్‌రావు, శైలేష్, రాజా రూ.50 లక్షలు
10. టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.5 లక్షలు
11. కోటం సంధ్య రూ.5 లక్షలు
12. సిశ్వాన్ ఇన్ ఫ్రా రూ.5 లక్షలు
13. వై.చలపతి రావు రూ.1 లక్ష
14. పరుచూరి శ్రీనివాసరావు రూ.1 లక్ష
15. సీహెచ్ దీపిక రూ.1 లక్ష
16. ఏ.శోభారాణి రూ.50 వేలు (నగదు)
17. స్వాతంత్ర్య సమరయోధులు-సర్వోదయ ట్రస్ట్ తరపున డా.మోహన్‌కృష్ణ రూ.1.50 లక్షలు
18. బొప్ప అనురాధ రూ.1 లక్ష
19. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఒక రోజు మూల వేతనం.
20. బి.అనురాధ రూ.1 లక్ష
21. పరుచూరి అజయ్‌కుమార్ రూ.10 వేలు
22. సంధ్యారాణి రూ.10వేలు... విరాళంగా అందించారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చి స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నందుకు దాతలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.






















చైతన్యరథం

# వరద బాధితులకు పలువురి విరాళాలు

## సీఎం చంద్రబాబుకు చెక్కులు అందజేత

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులకు సాయం అందిచేందుకు పలువురు ముందుకొస్తున్నారు. సీఎం చంద్రబాబును ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్ర వారం కలిసి చెక్కులు అందించారు. విరాళం అందించిన దాతల వివరాలు..

1. కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.రావు.... రూ.5 కోట్లు
2. ఏఎమ్ గ్రీన్-గ్రీన్ కో సంస్థ... రూ.5 కోట్లు
3. ఏపీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజెస్ అసోసియేషన్...రూ.1కోటి 50 లక్షలు
4. ఆర్.వీ.ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -రూ.1 కోటి
5. మోహిత్ మినరల్స్ సంస్థ... రూ.51 లక్షలు
6. కళ్యాణ్ ఆక్వారీస్ అండ్ మెరైన్ ఎక్స్‌పోర్ట్ ఇండియా లిమిటెడ్ అధినేత ఓవర్తి రాజేంద్రబాబు... రూ.10 లక్షలు
7. శ్రీకాకుళం జిల్లా మహిళా సమాఖ్య...రూ.10 లక్షలు
8. కోటపాటి జనార్ధన్ రావు... రూ.10 లక్షలు
9. PIVOX ల్యాబ్స్...రూ.7 లక్షల 3,999 లు
10. మధూర్ భార్గవ్ నాయుడు... రూ.5 లక్షలు
11. ఆల్ఫా ఎడ్యుకేషన్ సొసైటీ... రూ.5 లక్షలు
12. భార్గవ్‌రామ్ నాయుడు... రూ.5 లక్షలు
13. కమల కుమారి... రూ.5 లక్షలు
14. చెన్నుపాటి గాంధీ, ఆర్.లక్ష్మీ కుమారి... రూ.5 లక్షలు
15. శంకరరావు... రూ.3 లక్షలు
16. నూరెడ్డి నరేంద్రబాబు, వై జానకి... రూ.2 లక్షలు
17. ముక్కమల పార్థసారధి... రూ.2 లక్షలు
18. శ్రీనివాసం... రూ.1 లక్షా 22 వేలు.
19. యాదాటి రమేష్ బాబు, దుర్గారాణి... రూ.1 లక్ష
20. విజువల్లీ ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్.. రూ.1 లక్ష
21. టీజీవీస్ ఎంప్లాయీస్ కల్చర్ అసోసియేషన్.. రూ.1 లక్ష
22. ఎమ్.సాయిశ్రీ... రూ.25 వేలు
23. ఎస్.విజయలక్ష్మీ...రూ.10 వేలు
24. ఎస్.వెంకటేశ్వరరావు.. రూ.10 వేలు....

విరాళాలు ఇచ్చిన దాతలను సీఎం చంద్రబాబు అభినందించారు























## ఆ గణనాథుడు అందరికీ శుభం కలిగించాలి

**- తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు వినాయక చవితి శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): వినాయక చవితి పండుగ సందర్భంగా దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలి పూజ అందుకునే ఆ గణనాథుడు దయతో అందరికి శుభం కలిగించాలని కోరుకుంటున్నానన్నారు. వాడవాడలు చవితి పందిళ్లతో కళకళలాడాల్సిన సమయంలో వచ్చిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు విజయవాడ ప్రజలను తీవ్ర కష్టాల పాలుచేశాయి. వారి బాధలు తీర్చేందుకు అహర్నిశలూ ప్రయత్నిస్తున్నాం. ప్రజలు సాధారణ జీవితం పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి విపత్తులు రాకుండా చూడాలని ఆ వక్రతుండ మహా గణపతిని కోరుకుంటున్నాను. విఘ్నాలను అధిగమించి... రాష్ట్రం పురోగమనం సాధించేలా దీవించాలని కోరుకుంటూ.... రాష్ట్ర ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు అని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.

# బాధితులకు సాయంపై స్పందిస్తున్న దాతలు

## - మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేత

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు దాతల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. పలువురు ప్రముఖులు శుక్రవారం మంత్రి నారా లోకేష్‌ను కలిసి విరాళాలు అందజేశారు. తెనాలికి చెందిన బొమ్మినేని హాస్పిటల్ అధినేత బొమ్మినేని దుర్గారాణి రూ.15 లక్షలు, కాటూరి మెడికల్ కాలేజ్ యాజమాన్యం సిబ్బంది కలిపి రూ 10లక్షలు, విజయవాడకు చెందిన ప్రముఖ ఎన్నారై డాక్టర్ శోభ ఆర్ పాదిల రూ.10లక్షలు, బిజెపి సీనియర్ నేత పాతూరి నాగభూషణం సోదరుడు శ్రీనివాస్ రూ.5లక్షలు, యలమంచిలి అరుణ 2,02,000, ఎం మాధురీలత 1.5 లక్షలు, పాతూరి మధుసూదన్ రావు లక్ష, కోట వెంకట భాస్కరరావు 50 వేలు, వి.రామారావు రూ.10 వేలు, సాయి ఫేస్ స్కాన్ సెంటర్ యజమాని అన్నపూర్ణ 25 వేలు, ప్రభుకుమారి 20వేలు, కవిత 5వేలు అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

























# వరద బాధల నుంచి ప్రజలు త్వరగా కోలుకోవాలి

## ఆ దిశగా ప్రభుత్వ కార్యాచరణ




- వరద ప్రభావిత గ్రామాల్లో శరవేగంగా పారిశుద్ధ్య పనులు
- విధుల్లో 760 బృందాలు, 3702 మంది కార్మికులు
- అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి (చైతన్యరథం): వరద ముంపు బారిన పడిన గ్రామాల్లో ప్రజలు ఆ బాధల నుంచి త్వరగా కోలుకొనే విధంగా సహాయ, పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆ దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని, ఉన్నతాధికారులకు జిల్లాలలో పనుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించామన్నారు. శుక్రవారం ఉదయం వరద ముంపు బారినపడ్డ గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పనులపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్షించారు. సాయంత్రం మరోసారి నివేదికలు పరిశీలించి అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 760 బృందాలుగా ఏర్పడి, 3702 మంది కార్మికులు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారన్నారు. వారితో ఎప్పటికప్పుడు పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ అధికారులు చర్చిస్తూ, తగిన విధంగా దిశానిర్దేశం చేయాలి. ఆయా గ్రామాల్లో పనులను ఉన్నతాధికారులు సైతం క్షేత్ర స్థాయికి వెళ్ళి పరిశీలన చేయాలని ఆదేశాలు జారీచేశాం. ప్రభుత్వం పంపించిన బృందాల్లో ప్లంబర్, ఎలక్ట్రీషియన్ కూడా ఉన్నందున తాగు నీటి సరఫరా లైన్లు, వీధి దీపాలకు సంబంధించిన మరమ్మతులను కూడా సత్వరమే పూర్తి చేయించాలి. పాడైన పైపులను సరిచేయకపోతే సమస్యలు ఉత్పన్నమవుతాయి. అదే విధంగా ఓవర్ హెడ్ ట్యాంక్స్ శుభ్రం చేయడం, క్లోరినేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఎక్కడా నీటి నిలవలు లేకుండా చూడటంతోపాటు, మురుగు నీరు పారే మార్గాలను కూడా మరమ్మతులు చేసుకోవాలి. ప్రజారోగ్య శాఖతో సమన్వయం చేసుకొంటూ అంటు వ్యాధుల సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. పారిశుద్ధ్య చర్యల్లో పాలుపంచుకుంటున్న కార్మికులకు, ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి పవన్ అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా అధికారులు క్షేత్ర స్థాయి వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. సూపర్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామని, ఇందులో భాగంగా వరద ప్రభావం లేని ప్రాంతాల నుంచి ఉద్యోగులను తీసుకువచ్చి విధులు అప్పగించామన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్స్ శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం, వీధులను శుభ్రపరచి బ్లీచింగ్ వేయడం, మురుగు కాలువల్లో పూడిక తీత, చెత్త కుప్పల తొలగింపు ప్రక్రియను శరవేగంగా చేస్తున్నామని... వీలైనంత త్వరగా పారిశుద్ధ్య సంబంధిత పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఈ వివరాలను ఎప్పటికప్పుడు పీఆర్ వన్ యాప్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

**జిల్లాలవారీగా ఉన్నతాధికారులకు బాధ్యతలు**

ఉప ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా వరద ప్రభావిత జిల్లాలకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు. కృష్ణా, కాకినాడ, పశ్చిమగోదావరి జిల్లాలకు పిఆర్ ఆర్డీ డైరెక్టర్ కృష్ణ తేజ, గుంటూరు, ఏలూరు జిల్లాలకు ఉపాధి హామీ డైరెక్టర్ వై.వి.కె.షణ్ముఖ్ కుమార్, బాపట్ల, కోనసీమ జిల్లాలకు పంచాయతీరాజ్ ఈఎన్సీ బి.బాలు నాయక్, ఎన్టీఆర్, తూర్పుగోదావరి జిల్లాలకు ఆర్.డబ్ల్యూఎస్. విభాగం ఈఎన్సీ గ్రంజీవ రెడ్డి, పల్నాడు జిల్లాకు పీఆర్ అదనపు కమిషనర్ పీఆర్ సుధాకర్ రావు, ఏ.ఎస్.ఆర్. జిల్లాకు ఉపాధి హామీ సంయుక్త కమిషనర్ ఎమ్ శివప్రసాద్‌లకు బాధ్యతలు అప్పగించారు.

# జగన్‌ను జనమే తరిమికొడతారు

## - ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



విజయవాడ (చైతన్యరథం): వరద ముంపునకు గురైన విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 54,55,56 డివిజన్లలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం పర్యటించారు.గడపగడపకు తిరుగుతూ వరద బాధితుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి నిత్యావసర సరుకులు, తాగునీరు సరిగా అందుతున్నాయో లేదో అక్కడ ఉన్న అధికారులు అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో తిరుగుతూ ముంపు బాధితులకు నిత్యావసర సరుకులు, ఇతర సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలు చేయడానికి కూడా సమయం, సందర్భం అంటూ కొన్ని పరిమితులు ఉంటాయన్నారు. కానీ జగన్ ఈ పరిమితులను ఎప్పుడూ గౌరవించలేదని మండిపడ్డారు. ఎప్పుడూ ఆ హద్దులకు కట్టుబడలేదు. వరద రాజకీయాలతో ప్రభుత్వంపై బురద జల్లడానికి జగన్ చేస్తున్న ప్రయత్నాలను జనం కూడా ఛీ కొడుతున్నారు. విజయవాడలో వచ్చిన విపత్తుకు రాజకీయాలు అంటగట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు పై జగన్ చేసిన విమర్శలు నీచాతినీచమన్నారు. తప్పుడు ప్రచారాలతో, ప్రజలను రెచ్చకొట్టే ధోరణితో ఏకపక్ష రాజకీయాలు చేసే జగన్ లాంటి నాయకులు సమాజాన్ని నాశనం చేసేస్తారు. ఇటువంటి వారికి సంఘ బహిష్కరణో, రాష్ట్ర బహిష్కరణో సరైన చర్య అవుతుందని ప్రజాస్వామ్యవాదులు కోరుకుంటున్నారు. ఇంట్లో కూర్చుని ప్రభుత్వంపై విమర్శలు చెయ్యడం కాదు, క్షేత్ర స్థాయిలోకి వచ్చి నిరాశ్రయులను ఆదుకోవాలి. సినిమా హీరోల దగ్గర కంటే ఎక్కువ స్థాయిలో జగన్ దగ్గర డబ్బులున్నాయి. కానీ ఏనాడూ ఇటువంటి విపత్తుల్లో తనవంతు బాధ్యతగా జగన్ ముందుకొచ్చి చేయూత అందించిన ఆనవాళ్లు లేవు అనే విషయాన్ని రాష్ట్ర ప్రజలతో పాటుగా జగన్ మద్దతుదారులు కూడా తెలుసుకోవాలి. గతంలో విశాఖ కేంద్రంగా వచ్చిన హుదూద్ తుఫాన్ సమయంలో కూడా ఆనాటి టీడీపీ ప్రభుత్వానికి జగన్ 50 లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా ప్రకటించారు. కానీ ఆ మొత్తం ఇప్పటికీ అందలేదు. అలాగే ఇప్పుడు పార్టీ తరుపున జగన్ ప్రకటించిన కోటి రూపాయిల సాయం కూడా పత్రికా ప్రకటన రూపంలోనే ముగుస్తుందా.. లేక ఆచరణ సాధ్యమవుతుందా అనేది అంతు చిక్కని ప్రశ్నే. ఇప్పటి కైనా జగన్ నీచ రాజకీయాలు మానుకోవాలని మంత్రి వాసంశెట్టి అన్నారు. మంత్రి వెంట 54వ డివిజన్ కార్పొరేటర్, డివిజన్ టీడీపీ నాయకులు తర్షున్, సలీం, వార్డు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# వరదలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదు

- చేతనైతే సాయం చేయాలి, తప్పుడు విమర్శలు సహించేది లేదు
- మంత్రి డోలా మండిపాటు
- వైద్య శిబిరాల పరిశీలన



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ నేతలకు వరదల గురించి మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. వరద ముంపునకు గురైన విజయవాడ జక్కంపూడిలో శుక్రవారం మంత్రి డోలా పర్యటించారు. వరద బాధితులకు వైద్యం అందిస్తున్న మెడికల్ క్యాంపులను పరిశీలించారు. ఒక మహిళకు ఫిట్స్ రావటంతో మంత్రి దగ్గరుండి వైద్యం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. సొంత జిల్లాలో గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోతే ఆ గేటు పెట్టడం చేతకాని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి నేడు వరదలపై మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. కష్టాల్లో ఉన్న ప్రజలను తమ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు చేతనైతే వరద బాధితులకు సాయం చేయాలి తప్ప... తప్పుడు విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. అనంతరం...మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి గొల్లపూడిలోని వ్యవసాయ మార్కెట్లో వరద బాధితులకు అందించనున్న నిత్యవసర సరుకులను పరిశీలించారు.



# వరద బాధితులకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం

## - శ్రీకాకుళం జిల్లా పొదుపు సంఘాల మహిళల ఔదార్యం

విజయవాడ(చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా పొదుపు సంఘాల మహిళల ఔదార్యం ఆదర్శనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. విజయవాడ వరద ముంపు బాధిత ప్రజలను ఆదుకునేందుకు అండగా నిలిచి బాధితుల సహాయార్థం శ్రీకాకుళం జిల్లా పొదుపు సంఘాల మహిళలు అందించిన రూ.10 లక్షలు ఆర్థిక సహాయం చెక్‌ను మంత్రి అచ్చెన్నాయుడు సమక్షంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి అందజేశారు. విపత్కర సమయంలో బాధిత ప్రజలను ఆదుకోవడానికి మహిళలు ముందుకు వచ్చి మానవత్వం చాటుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

# నలుగురి ప్రాణాలు కాపాడిన చంద్రశేఖర్ మృతి బాధాకరం

## - ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ (చైతన్యరథం): వరద ముంచెత్తుతుంటే తన గురించి ఆలోచించకుండా నలుగురి ప్రాణాలు కాపాడిన పలిశెట్టి చంద్రశేఖర్ అనే యువకుడు అదే వరద ఉధృతికి ప్రాణాలు కోల్పో వడం బాధాకరమని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. బుడమేరు వరద ఉధృతిలో పోటెత్తుతున్న వరదలో నలుగురిని సురక్షిత ప్రాంతానికి చేర్చిన చంద్రశేఖర్ వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందటం చాలా బాధాకరం అన్నారు.

సింగ్‌నగర్ తోటవారి వీధిలో గేదెల ఫామ్ నడుపుతున్న శ్యామ్, అతని సోదరుడు చంద్ర శేఖర్ తక్కువ ధరకు నాణ్యమైన పాలు చుట్టుపక్కల ప్రజలకు అందిస్తున్నారని తెలిసిందని, నలుగురు ప్రాణాలు కాపాడాలనే ఉద్దేశంతో అక్కడకు వెళ్లిన యువకుడు అనుకోని విధంగా మృతి చెందడం శోచనీయమన్నారు. బుడమేరు వరద కారణంగా చంద్రశేఖర్ మృతి చెందడం, గేదెలు వరద ఉధృతికి కొట్టుకుపోవడం చంద్రశేఖర్ కుటుంబంలో తీరని విషాదం మిగిల్చిందన్నారు. చంద్రశేఖర్ కుటుంబానికి మంత్రి అచ్చెన్నాయుడు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.. చంద్రశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# బుడమేరు పాపం జగన్‌రెడ్డిదే

## - బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



విజయవాడ (చైతన్యరథం): జగన్‌రెడ్డి చేసిన పాపాలను పక్కవారికి అంటగడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. విజయవాడలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రతి సందర్భాన్ని రాజకీయం చేయడం తగదని వైసీపీ నేతలకు హితవు పలికారు. ప్రజల ప్రాణాలు పోతున్న సమయంలో కూడా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే బుడమేరుకు గండి పడిందని చెప్పారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రూ. 400 కోట్లతో బుడమేరు పటిష్టతకు పనులు చేపట్టిందని తెలిపారు. తరువాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించిందని పురందేశ్వరి విమర్శించారు. బుడమేరు అధునీకరణ పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ఇంత విపత్తు సంభవించేది కాదన్నారు. వారు చేసిన పాపాన్ని పక్కవారికి అంటకడుతున్నారని దుయ్యబట్టారు. భారీ వర్షాల కారణంగా ఎంత నష్టం వాటిల్లిందో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసి సాయం అందిస్తుందని చెప్పారు.

# ధైర్యంగా ఉండండి!



- బాధిత రైతులకు కేంద్రమంత్రి చౌహాన్ పిలుపు
- కేంద్ర, రాష్ట్రాలు అండగా ఉంటాయని హామీ
- పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించా..
- కేంద్రానికి నివేదించి సాయం చేస్తామన్న మంత్రి
- చౌహాన్ ముందు గోడు వెళ్లబోసుకున్న బాధిత రైతులు

కేసరపల్లి (చైతన్య రథం): రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, ధైర్యంగా ఉండాలని కేంద్ర మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ పిలుపునిచ్చారు. వరదల కారణంగా సంభవించిన పంటనష్టం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు సానుకూలంగా ఉంటాయని హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం ఆయన గన్నవరం మండలంలోని కేసరపల్లిలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బ తిన్న వరి పంట పొలాలను పరిశీలించారు. ఎస్‌విఎల్ లైలా గ్రీన్ మెడోస్ ప్రవేశ మార్గంలోని తోరణం వద్ద రైతులను కలుసుకున్నారు. ముందుగా ఆయన కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు,గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వై.సత్యనారాయణ చౌదరి, రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ,జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్‌రావులతో కలిసి ముంపుబారిన పడిన పంట పొలాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు.

కేసరపల్లికి చెందిన పలగాని శ్రీనివాసరావు మంత్రి ముందు తన గోడు వెళ్ళబోసుకుంటూ తాను 30 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ఎంటీయు 1318, ఎంటీయు 1061 వరి రకాలను సాగు చేశానని, అయితే నడుములోతు బుడమేరు వరదతో పంట పూర్తిగా మునిగి కుళ్లిపోయిందని వేదనతో వరి దుబ్బులను మంత్రికి చూపించాడు. సాధారణంగా ఎకరానికి 35 నుంచి 40 బస్తాల దిగుబడి వస్తుందని, పెట్టుబడిపోను ఎకరానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఆదాయం వస్తుందని రైతు తెలిపారు. భూయజమానికి ఎకరానికి రూ.15 వేలు కౌలు ముందుగానే చెల్లిస్తామన్నారు.

అదేవిధంగా మరో రైతు చదలవాడ కృష్ణారావు మాట్లాడుతూ తాను 10 ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నానని, పంట మొత్తం వరదలకు పూర్తిగా నీట మునిగి నష్టపోయానని రోధించాడు. తనకు ఇద్దరు ఆడపిల్లలని, పంటలు నష్టపోయి రోడ్డున పడ్డానని, ఎలాగైనా తమను ఆదుకోవాలని కోరారు. విత్తనాలు, ఎరువులు ఇన్‌పుట్ సబ్సిడీని అందించాలని కోరారు. మంత్రి రైతును అక్కున చేర్చుకుని అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి చౌహాన్.. జిల్లా వ్యవసాయ శాఖ అధ్వర్యంలో పంటల నష్టంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించారు.

అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించేందుకు వచ్చానని తెలిపారు. జిల్లాలో ఎక్కువగా వరి, అరటి, పసుపు, కంద, తమలపాకు, కూరగాయలు తదితర పంటలు తొమ్మిది రోజులపాటు నీట మునిగి ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లిందని తెలిపారు. తానూ రైతు కుటుంబాన్నించి వచ్చానని, రైతు కష్టాలపై అవగాహన ఉందన్నారు. పొలాల్లోని నీరు నాలుగైదు రోజుల్లో బయటకు పోయివుంటే పంట దక్కేందుకు అవకాశం ఉండేదని, కానీ 9 రోజులపాటు పూర్తిగా నీట మునిగి నష్టపోయిన పంటలను ప్రత్యక్షంగా చూశానన్నారు.

వరదల ప్రభావం రైతులపై ప్రత్యక్షంగా పడిందని, దేశ ప్రధానితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులు ఆందోళన చెందొద్దని ధైర్యం చెప్పారు. సొంత భూమి కలిగిన రైతులతోపాటు కౌలు రైతులను ఆదుకునే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా అడుగులు ముందుకు వేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్దవున్న రూ.3,400 కోట్ల ఎస్‌డిఆర్‌ఎఫ్ నిధులతో రైతులకు తాత్కాలిక తక్షణ ఉపశమన చర్యలు తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకానికి సంబంధించిన ప్రీమియం చెల్లించకపోవడంతో ప్రస్తుతం అందుకు రైతులు పరిహారాన్ని పొందడానికి అవకాశం లేకుండా పోయిందని, దీనిపై తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుత వరద నీరు తగ్గిపోయాక రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న రైతుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామన్నారు. రైతులకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాలతో రైతులకు కచ్చితంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కార్యక్రమంలో ముందుగా ఆయన సభ వద్ద రైతులతో ముఖాముఖి మాట్లాడారు. కేసరపల్లి గ్రామానికి చెందిన సీతారామయ్య మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన తాను 10 ఎకరాలను కౌలుకు తీసుకొని ఎంటీయు 1318 రకం వరి సాగు చేశానన్నారు. వరి నాట్లు వేసి 60 రోజులు అయిందని, ప్రస్తుతం చేలు చిరుపొట్ట దశలో ఉండగా బుడమేరు వరద ముంచెత్తి పంటను పూర్తిగా నాశనం చేసిందని వివరించారు. ఇప్పటికీ ఎకరానికి 25 వేల రూపాయలు ఖర్చు చేశానని, భూయజమానికి ఎకరానికి 15 బస్తాలు లెక్కన కౌలు ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని రైతు మంత్రికి తెలిపారు. అదే గ్రామానికి చెందిన మరో రైతు ఎడ్లపల్లి సాంబశివరావు మాట్లాడుతూ 40 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి పంట సాగు చేశానన్నారు. బుడమేరు వరదలతో 70 రోజుల పంట పూర్తిగా నీట మునిగి నష్టం వాటిల్లిందని, కౌలు ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్ పద్మావతి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జనం ఛీకొట్టినా తీరు మారని జగన్

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం(చైతన్యరథం): ప్రజలు దారుణంగా ఓడించినా వైసీపీ అధినేత జగన్‌రెడ్డి బుద్ధి మాత్రం మారలేదని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళంలో శుక్రవారం మీడియాతో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ జగన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌ను భరించలేకే ఆయన ఐదేళ్ల పాలనకు ప్రజలు ముగింపు పలికారని చెప్పారు. అయినప్పటికీ తన పద్ధతిని,నెగెటివ్ యాటిట్యూడ్‌ను జగన్ మార్చుకోలేదని విమర్శించారు. జగన్ వల్ల రాష్ట్రానికి ప్రమాదం ఉందనే భావనతోనే ప్రజలు ఆయనను పక్కన పెట్టారని చెప్పారు. జగన్ ఎక్కడకు వెళ్తే అక్కడ ప్రజలకు ప్రమాదం ఉంటుందన్నారు. విజయవాడ వరదలపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. చంద్రబాబు నివాసం మునగకుండా ఉండేందుకు బుడ మేరుకు గేట్లు ఎత్తేశారని, అమరావతి మునిగిపోయిందని జగన్ అబద్ధాలు చెబుతున్నారన్నారు. భారీ వరదల సమయంలోనూ రాజకీయం చేయాలనే నీచపు ఆలోచన జగన్‌కు రావడం దురదృష్టకరమన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా విపత్తు పరిస్థితిలో డ్రోన్లను ఉపయోగిస్తూ సీఎం చంద్రబాబు ఆదుకుంటున్నారని చెప్పారు. మనుషులు చేరుకోలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా సహాయం అందించామని తెలిపారు. ఇంత చేస్తున్నా జగన్ బురద రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడంలో తనకుతానే సాటి అని చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారని రామ్మోహన్ నాయుడు కితాబిచ్చారు. వరదలను రాజకీయాలకు వాడుకోవడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని... తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కావాల్సిన సహకారం అందిస్తోందని చెప్పారు.

### ప్రజలు కష్టాల్లో ఉన్నారని కాదు..!

## పాస్‌పోర్ట్ రాకపోవటమే కారణం

- జగన్ లండన్ పర్యటనకు బ్రేక్
- వరదల్లో ఇబ్బంది పడుతున్న జనం కోసమేనని వైసీపీ పేటీఎం బ్యాచ్ ప్రచారం
- అసలు కారణం తెలిశాక ఛీ కొడుతున్న ప్రజలు

అమరావతి(చైతన్యరథం): జగన్ రెడ్డి లండన్ ప్రయాణం ప్రస్తుతానికి ఆగిపోయింది. అయితే వైసీపీ పేటీఎం బ్యాచ్ ప్రచారం చేస్తున్నట్లుగా.. జనం వరదల్లో ఇబ్బందులు పడుతున్నందున జగన్ పర్యటన వాయిదా వేసుకోలేదు. పాస్‌పోర్ట్ కష్టాల కారణంగానే జగన్ లండన్ పర్యటన ఆగిపోయింది. ఇటీవలి ఎన్నికల్లో ఘోరపరాజయంతో సీఎం పదవి పోవడంతో జగన్ డిప్లొమాట్ పాస్‌పోర్ట్ రద్దయింది. జనరల్ పాస్‌పోర్ట్ కోసం జగన్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 3నుంచి 25వరకు లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు జగన్‌కు అనుమతి ఇవ్వగా.. విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో ఉన్న పెండింగ్ కేసుపై నిరంభ్యతర పత్రం (ఎన్వోసీ) తీసుకోవాలంటూ ఇటీవల పాస్‌పోర్టు కార్యాలయం జగన్‌కు లేఖ రాసింది. ఎన్వోసీ కోసం విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో జగన్ పిటిషన్ వేయగా.. ఒక ఏడాది పాటు పాస్‌పోర్ట్ ఇవ్వాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో జగన్ లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. జగన్ లండన్ టూర్‌కు సీబీఐ కోర్టు ఇప్పటికే అనుమతి ఇచ్చిందని ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చిన తర్వాత ప్రజాప్రతినిధుల కోర్టు షరతులు విధించిందని హైకోర్టుకు తెలిపారు. ఈ విధంగా షరతులు విధించడం సరికాదన్నారు. ఎన్వోసీ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది.




పాస్‌పోర్ట్ రాకపోవడంతో జగన్ లండన్ ప్రయాణం వాయిదా పడింది. ఇది అసలు వాస్తవం కాగా.. వైసీపీ పేటీఎం బ్యాచ్ మాత్రం వరదలతో ఇబ్బంది పడుతున్న జనం కోసం లండన్ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారని ప్రచారం చేస్తోంది. అయితే హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌తో నిజం వెలుగులోకి వచ్చింది.

ఇప్పటివరకూ తమ కోసం జగన్ లండన్ ప్రయాణం మానుకున్నారని అనుకున్న జనం వాస్తవం తెలుసుకుని విస్తుపోతున్నారు. లండన్‌కు వెళ్లే దారిలేక విజయవాడలో బురద రాజకీయం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పాస్‌పోర్టు ఉంటే జనం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నాసరే జగన్‌వెంటనే లండన్ వెళ్లిపోయే వారని,అది లేకపోవటంతో నీచరాజకీయాలు చేస్తున్నారని అసహ్యించుకుంటున్నారు. వరదలకన్నా అబద్ధాల జగనే రాష్ట్రానికి పెద్ద విపత్తు అని చీదరించుకుంటున్నారు.

# మంత్రి లోకేష్ చొరవ

# ఆక్వా రైతుల రెండేళ్ల సమస్యకు పరిష్కారం

- పసిఫిక్ మహా సముద్రం నుంచి తల్లిరొయ్యలు రాష్ట్రానికి రప్పించేలా సరఫరా సంస్థతో చర్చలు
- దక్షిణకోస్తాలో 20వేల మంది రొయ్యరైతులకు మేలు చేకూర్చిన యువనేత



అమరావతి(చైతన్యరథం): దీర్ఘకాలంగా పేరుకు పోయిన సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, యువనేత నారా లోకేష్. సమస్య ఏదైనా కావచ్చు... వ్యక్తిగతమైనదైనా, సంస్థాగతమైనదైనా... తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత విభాగాలతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలోని సుమారు 20వేలమంది రొయ్యరైతులు ఎదుర్కొంటున్న ఓ జటిలమైన సమస్య తన దృష్టికి రాగానే వెంటనే పరిష్కరించి నాయకుడంటే ఇలా ఉండాలంటూ శభాష్ అన్పించుకున్నారు. రాష్ట్రంలో ఆక్వా రైతులు రెండురకాల రొయ్యలను ప్రధానంగా పండిస్తున్నారు. ఒకటి వనామీ రకం కాగా, రెండవది మోనోడాన్ బ్లాక్ టైగర్ రకం. ఆక్వా రైతులు తమకు అవసరమైన సీడ్‌ను కేంద్రప్రభుత్వ సంస్థ సీఏఏ (Coastal Aquaculture Authority) గుర్తింపు పొందిన హేచరీస్ నుండి కొనుగోలు చేస్తారు. మన రాష్ట్రంలో రైతులకు సీడ్ సరఫరా చేసేందుకు వైష్ణవి హేచరీస్ సంస్థ గుజరాత్‌లో బిఎంసి ని ఏర్పాటు చేసింది. అక్కడకు పసిఫిక్ సముద్రం నుండి పిపిఎల్ స్థాయి తల్లి రొయ్యలు దిగుమతి చేసుకొని, వాటిని స్థానిక హేచరీలకు పంపి సీడ్ ఉత్పత్తి చేసి మన రాష్ట్రంలోని రొయ్య రైతులకు మోనోడాన్ టైగర్ సీడ్ సరఫరా చేస్తున్నారు. మోనోడాన్ టైగర్ రకానికి అమెరికా, యూరప్, గల్ఫ్ లో డిమాండ్ ఉన్న కారణంగా ఈ రకం రొయ్యల సాగుకు దక్షిణ కోస్తాలోని ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల ఆక్వా రైతులు మొగ్గుచూపుతున్నారు. ఈ రకం రొయ్య కిలోకు 10 కౌంట్ వరకు వచ్చే అవకాశముంది. ఈ రకం 30 కౌంట్‌కి కిలోకి 410 రూపాయల ధర లభిస్తుండగా, 10 కౌంట్ కు గరిష్టంగా 1000 రూపాయల వరకు ధర పలుకుతుంది. ఇదిలావుండగా మోనోడాన్ రకం రొయ్య సీడ్ ను సరఫరాచేసే వైష్ణవి హేచరీస్ వారు గుజరాత్ బిఎంసిలో పెంచిన తల్లి రొయ్యల నుండి సీడ్ ఉత్పత్తి చేసి మన రాష్ట్ర రైతులకు సరఫరా చేయడం వల్ల సరిగా కౌంట్ రాక రైతాంగం నష్టపోతున్నారు. పసిఫిక్ మహా సముద్రం నుంచి నేరుగా తల్లిరొయ్యల ను ఇక్కడకు తెప్పించి, స్థానిక హేచరీస్ ద్వారా సీడ్ తయారు చేసి ఇవ్వాలని, దీనివల్ల మంచి కౌంట్ లభిస్తుందని రాష్ట్ర రైతులు ఎప్పటినుంచో కోరుతున్నారు. గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు. ప్రకాశం జిల్లా రొయ్య రైతుల సంఘం అధ్యక్షుడు దుగ్గినేని గోపీనాథ్ మెయిల్ ద్వారా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. మంత్రి లోకేష్ వెంటనే స్పందించి ఫిషరీస్ అధికారులను ఈ సమస్యను పరిష్క రించాలని ఆదేశించారు. దీంతో ఫిషరీస్ కమిషనర్.. సంస్థ ప్రతినిధులతో మాట్లాడి పసిఫిక్ మహాసముద్రం నుంచి తల్లి రొయ్యను తెప్పించి, స్థానికంగానే సీడ్ తయారుచేసి ఇక్కడి రైతులకు ఇచ్చేందుకు అంగీకరించారు. అంతేగాక ప్రకాశం జిల్లాలో ఇటీవల సరఫరా చేసిన సీడ్ సరిగా లేకపోవడంతో నష్టపోయామని రైతులు చెప్పడంతో మత్స్యశాఖ కమిషనర్, సంబంధిత అధికారులను అక్కడకు పంపించారు. నష్టపోయిన సుమారు 300మంది రైతులకు మళ్లీ నాణ్యమైన సీడ్ సరఫరా చేసేందుకు వైష్ణవి సంస్థ అంగీకారం తెలిపింది. కేవలం మెయిల్ సమాచారంతో తమ సమ స్యను పరిష్కరించిన మంత్రి లోకేష్‌కు గోపీనాథ్ కృత జ్ఞతలు తెలిపారు. రెండేళ్ళుగా తాము ఎదుర్కొంటున్న సమస్య లోకేష్ చొరవతో పరిష్కారమైందని హర్షం వ్యక్తంచేశారు. రైతులనుంచి రొయ్యలను కొనుగోలు చేసే ఎగుమతిదారులు ధరలను రోజువారీగా నిర్ణయి స్తుండటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, కనీసం ఒకేధర 15రోజులు ఉండేలా ధరలను స్థిరీక రించాలని గోపీనాథ్ కోరారు. ఈ విషయమై త్వరలో ఆయా కంపెనీలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

గురువుల గౌరవాన్ని పెంచేలా

## మంత్రి లోకేష్ కీలక నిర్ణయం

**- అధికారికంగా గురుపూజోత్సవం - నిర్వహణకు నిధులు విడుదల**

అమరావతి(చైతన్యరథం): భావిభారత పౌరులను తయారు చేసే గురువులను గౌరవించేలా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం తీసు కున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించుకునేందుకు ప్రతి జిల్లాకు లక్ష రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడానికి బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు లేవు. దీంతో గతంలో టీచర్స్ డే నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలు, ఇతర దాతలు ద్వారా నిధులు సేకరించుకునేవారు. ఈ ఏడాది ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో మినహా అన్ని జిల్లా కేంద్రాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గురుపూజోత్సవం నాడు ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతూ.. లోకేష్ తీసుకున్న నిర్ణయంతో ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

### వరద బాధితులకు బాసట

## మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేసిన దాతలు

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులకు చేయూత ఇచ్చేందుకు దాతలు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. పలువురు ప్రముఖులు శుక్రవారం మంత్రి నారా లోకేష్‌ను కలిసి విరాళాలు అందజేశారు. భూపతిరాజు సీతాదేవి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు రూ.10లక్షలు, ఆంధ్రప్రదేశ్ నెఫ్రాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.అమ్మన్న రూ.5లక్షలు, విజయవాడ హైటెక్ ప్రింట్ సిస్టమ్స్ యజమాని ఎస్‌వీఎస్ శెట్టి రూ.1,71,272, మండవ వెంకట సూర్యప్రతాప్, నాగశ్వేత దంపతులు రూ.50వేలు, కోనేరు అనిల్‌కుమార్ రూ.50వేలు అందజేశారు. బాధితుల ను ఆదుకునేందుకు ముందుకువచ్చిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## అధికార మదంతోనే టీడీపీ కార్యాలయంపై దాడి

- జగన్‌రెడ్డి, సజ్జల, ఇంటెలిజెన్స్ పాత్రపై నిగ్గు తేల్చాలి
- అసలు సూత్రధారులను అరెస్టు చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): అధికార మదంతోనే మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగిందని పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లక్షలాది కార్యకర్తలు పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఒక దేవాలయంగా భావిస్తారు. ఇటీవల హైదరాబాద్‌లో అరెస్టయిన మాజీ ఎంపీ నందిగం సురేష్ దాడి కేసులో పాత్రధారి మాత్రమే..అసలు సూత్రధారులు ఎవరో తేల్చి వారిని త్వరగా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి సీఎం జగన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జలకు తెలియకుండానే టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగిందా? అని ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని దాడి చేయటం, కేసును సరిగ్గా విచారణ చేయకుండా పక్కన పడేశారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆ కేసు దర్యాప్తును వేగవంతం చేసినట్టు తెలిపారు. పార్టీ కార్యాలయంపై దాడి పెద్ద కుట్ర.. పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగింది.. దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిని, అరెస్టు కాబోతున్న వారిని కూడా పోలీసు కస్టడీలోకి తీసుకోవాలి.. ఈ కుట్రలో అసలు సూత్రధారులు ఎవరు? దాడి చేయ మని చెప్పిన వారు ఎవరో పోలీసులు బయటకు తీయాలని కోరారు. దాడి సమయంలో అందరి చేతుల్లో బీరు బాటిళ్లు ఉండటం ఆ రోజు నేను చూశాను.. మందు వారికి ఎవరు పోయించారు.. ఎంత తాగకపోతే వాడు కేంద్ర కార్యాలయంపై మందు ఉండగానే బాటిళ్లు విసిరికొట్టి ఉంటారు.. డ్రగ్స్ సైతం సేవించి ఉన్నారు. అరెస్టు చేసిన వారందరికీ డ్రగ్స్ టెస్టులు కూడా నిర్వహించాలని కోరారు. ఇందులో జగన్‌రెడ్డి పాత్ర ఎంత? సజ్జల పాత్ర ఏమిటి? ఇంటెలిజెన్స్ పాత్ర ఏమిటి? అనేది నిగ్గు తేల్చి కుట్ర మొత్తం బయటకుతీయాలని డిమాండ్ చేశారు.



## రాష్ట్రానికి జగనే ఒక విపత్తు : మంత్రి అనగాని

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి జగనే ఒక పెద్ద విపత్తు అని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. మానవ తప్పిదం వల్లనే వరదల వల్ల పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన విషయం వాస్తవమని, ఆ మానవ తప్పిదానికి ప్రధాన కారణం జగన్ రెడ్డినేనని అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ గాలికొదిలేశారన్నారు. ఈ ప్రాజెక్టులకు జగన్ రెడ్డి తట్ట మట్టి కూడా వేయలేదన్నారు. ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదన్నారు. దాని ఫలితంగానే మ్యాన్ మేడ్ డిజాస్టర్స్ జరుగుతున్నాయని, ఆ మ్యాన్ జగన్ రెడ్డే అన్నారు. 2019 ఆగస్టులో చంద్రబాబు ఇల్లు ముంచడానికి ప్రకాశం బ్యారేజ్‌లో నీటి ప్రవాహాన్ని అడ్డుకోని జగన్ రెడ్డి మానవ తప్పిదానికి పాల్పడ్డారని అన్నారు. 2021లో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 44 మంది చనిపోయి వేలాదిమంది నిరాశ్రయులవడానికి కారణం జగన్ ఇసుక మాఫియానే కారణమన్నారు. 2023 డిసెంబర్‌లో గుండ్లకమ్మ ప్రాజెక్టులో రెండో గేటు కొట్టుకుపోవడం, 2023 ఆగస్టులో పోలవరం గైడ్ బండ్ కుంగిపోవడం వంటివన్నీ జగన్ చేసిన మానవ తప్పిదాలేనని మంత్రి అనగాని అన్నారు. బుడమేరుకు గండ్లు పడి విజయవాడ మునిగిపోవడానికి కూడా జగన్ రెడ్డినే కారణమన్నారు. బుడమేరును కబ్జా చేసి ఆక్రమణలకు పాల్పడిన వైసీపీ నేతలు, జగన్ రెడ్డే విజయవాడకు వచ్చిన విపత్తుకు కారణమని అన్నారు. బుడమేరు నుండి వరద నీటిని క్రిష్ణా నదికి మళ్లించేందుకు 2017లో టీడీపీ ప్రభుత్వం రూ.150 కోట్లు ఖర్చు చేసిందని, కానీ జగన్ ప్రభుత్వం మాత్రం వచ్చిన వెంటనే పనులు ఆపేసిందని, దీని వల్లే వరదల వల్ల విజయవాడ మునిగిపోయిందని అన్నారు. బుడమేరు ఆనుకుని ఉన్న స్థలాలను కబ్జా చేసి, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, అక్రమ లేఅవుట్లు వేసి గజం రూ.30 వేల నుంచి రూ.50 వేలకు జగన్ రెడ్డి అనుచరులు అమ్మేసుకున్నారని ఆరోపించారు. బుడమేరు ఆధునీకరణ పనులు చేయకుండానే ప్రజాధనాన్ని మాత్రం బిల్లులు చేసుకొని అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి వైసీపీ నేతలు తినేశారని మంత్రి అనగాని ధ్వజమెత్తారు.

# ప్రతి బాధిత కుటుంబానికీ సరుకుల కిట్లు




- రేషన్, ఆధార్ కార్డులు లేకున్నా పంపిణీ
- ఆపత్కాలంలో ప్రజలకు అండగా ప్రభుత్వం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్
- వరద ప్రాంతాల్లో నిత్యావసరాల సరఫరా ప్రారంభం

విజయవాడ (చైతన్యరథం): వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల్లో ధైర్యం, భరోసా నింపేందుకు ప్రభుత్వం తరపున ఉచితంగా అందజేస్తున్న నిత్యావసర సరుకులు ప్రతి బాధిత కుటుంబానికీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచన మేరకు పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ సంయుక్తంగా ఈ నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. శుక్రవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఉచిత నిత్యావసర సరుకులను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి నాదెండ్ల లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ఆరురోజులుగా ఈ విపత్తును ఎంతోధైర్యంతో ఎదుర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యంత్రాంగం తక్షణం స్పందించి అద్భుతంగా సహాయక చర్యలు చేపట్టింది. ప్రభుత్వంతో పాటు ఎంతోమంది పౌరులు సేవా భావంతో ముందుకువచ్చి సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా విజయవాడ, పరిసర ప్రాంతాల్లోని వరద ముంపు బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, కిలో చొప్పున పంచదార, కందిపప్పు, వంటనూనె, రెండు కిలోల చొప్పున ఉల్లిపాయలు, బంగాళ దుంపలు సరఫరా చేయాలని నిర్ణయించాం. వీటితో పాటు మున్సిపల్‌శాఖ నుంచి వచ్చిన మరికొన్ని సరుకులను అందచేస్తున్నట్లు తెలిపారు.

### 1100 రేషన్ వాహనాలతో పంపిణీ

1100 రేషన్‌పంపిణీ వాహనాల ద్వారా అనేక జిల్లాల నుంచి యంత్రాంగం కదిలి వచ్చి ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటునట్టు చెప్పారు. ఈ ఒక్కరోజులోనే 70వేల మంది బాధితులకు ఉచిత నిత్యావసర సరుకులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఉచిత కిట్లు వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ,ప్రతి పౌరుడికీ అందేలా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. వివిధ జిల్లాల నుంచి 400లారీల్లో సరుకులు తెప్పించామని పేర్కొన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డులు లేనివారికి కూడా మొబైల్ నెంబర్, వివరాలు నమోదు చేసుకుని కిట్లు పంపిణీ చేయాలని ఆదేశించినట్టు చెప్పారు. ప్రతి ఇంటికీ సరుకులను చేర్చేవిధంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు సహకరించాలని కోరారు. పండుగ పూట కూడా పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

### నిత్యావసరాల కిట్ల తనిఖీ

ముందుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచిన నిత్యావసర సరుకుల వాహనాలను తనిఖీ చేశారు. ఉచిత కిట్లలో పేర్కొన్న వస్తువులు ఉన్నాయా లేదా అని లోడ్ చేసిన ప్రతి వాహనంలో చెక్ చేశారు. ప్రతి వస్తువు ప్రజలకు చేరే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వాహన డ్రైవర్లు, సిబ్బందిని ఆదేశించారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో నిత్యావసర సరుకుల ప్యాకింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్వాక్రా సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా ఇక్కడకు వచ్చి సేవలు అందిస్తున్నారు. నిత్యావసర సరుకుల ప్యాకింగ్‌లో వారంతా పాలుపంచుకున్నారు. నాదెండ్ల మనోహర్ కార్యక్రమాన్ని పరిశీలించారు.

ఈ విపత్తు సమ యంలో డ్వాక్రా మహిళలు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పౌరస రఫరాల శాఖ ముఖ్యకార్యదర్శి వీరపాండ్యన్, ఆహార పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






# వరద ప్రాంతాల్లో మంత్రి ఫరూక్ పర్యటన



- ట్రాక్టరులో ఇంటింటికీ వెళ్లి సహాయక చర్యలు
- బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా
- అవివేకంతోనే జగన్ అర్థం పర్థం లేని ఆరోపణలు
- సైకో రెడ్డిని వరద బాధితులే ఛీకొట్టారని ధ్వజం

విజయవాడ(చైతన్యరథం): నగరంలోని అజిత్‌సింగ్ నగర్ వరద ప్రభావిత ప్రాంతా ల్లో ఐదవ రోజూ శుక్రవారం న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పర్యటించారు. బాధితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చా రు.ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, ఇతర ముఖ్య నాయ కులు ఆయనవెంట ఉన్నారు. అజిత్‌సింగ్ నగర్,దాబకొట్ల రోడ్డు,ముస్తఫా మసీద్ వీధి తదితర ప్రాంతాల్లో మోకాటి లోతు నీళ్లలో వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఎక్కువగా ఉండడంతో ట్రాక్టరుపై ఎక్కి పరిశీలించా రు. తాగునీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, ఇతర ఆహారపదార్థాలను పంపిణీ చేశారు. ముంపునకు గురికావడంతో ముస్తఫా మసీదులో పంపింగ్ మోటార్ కాలిపోయిందని, మైక్ ఆడియో పరికరాలు,ప్రేయర్ మ్యాట్లు దెబ్బతిన్నాయని ఆదుకోవాలని నిర్వాహకు లు కోరారు. స్పందించిన మంత్రి ఫరూక్ ముంపు ప్రాంతాలలో ఉన్న మసీదులలో వివిధ రకాల నష్టాలపై అంచనా వేసి నివేదిక ఇవ్వాలని వక్ఫ్ బోర్డు సీఈవోను ఆదేశించారు. నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు

### అవివేకంతోనే జగన్ అర్థంపర్థం లేని ఆరోపణలు

ఐదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అరాచక పాలన సాగించిన జగన్‌రెడ్డి విపత్తు సమయంలో కూడా అవివేకంతో అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తూ తనలోని సైకోతత్వాన్ని ఇంకా ప్రదర్శిస్తున్నాడని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నిద్రాహారాలు మాని మంత్రివర్గంతోపాటు అధికార యం త్రాంగం వరద బాధితులను ఆదుకునేందు కు యుద్ధప్రాతిపదికన పనిచేస్తుంటే వైసీపీ నాయకులు బురదజల్లేందుకు ప్రయత్నిస్తుండదం చూసి రాష్ట్ర ప్రజలంతా సైకో జగన్‌రెడ్డి, సైకో వైసీపీ నాయకుల తీరును చూసి అసహ్యించుకుంటున్నారని విమర్శిం చారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ముంపు ప్రాంతాల్లో పర్యటించడం లేదని విమర్శిస్తున్న వైసీపీ నాయకులకు ఆయనే సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. తాను పర్యటిస్తే వరద సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుం దని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అదేశాలు జారీ చేస్తున్న విష యం తెలిసి కూడా పదేపదే ఆరోపణలు చేస్తుండటం అర్థరహితమని అన్నారు. ప్రతి వరద బాధితుని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టడం జరిగిం దని వివరించారు. వరద నష్టాన్ని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు కేంద్ర ప్రత్యేక బృందం పరిశీలించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని శాఖల వారీ గా పూర్తి వరద నష్టాన్ని అంచనా వేసి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్,పురపాలక మంత్రి నారా యణలతో మంత్రి ఫరూక్ సమావేశమ య్యారు. బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితి, క్షేత్రస్థాయిలో వరద సహాయక చర్యలపై చర్చించారు.







# వరద బాధితులను ఆదుకోవడం మన బాధ్యత

- హెూంమంత్రి వంగలపూడి అనిత
- భవానీపురంలో చీరలు, దుప్పట్ల పంపిణీ

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవడం మన బాధ్యత అని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆరో రోజూ ఆమె సహాయక చర్యల్లో పాల్గొన్నారు. భవానీపురం 121, 122 సచివాలయాల పరిధిలో తనవంతు బాధ్యతగా స్వయంగా తెప్పించిన చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు.

ఆ పన్నులకు సాయమందిస్తూ వారికి ధైర్యం చెబుతూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. సీఎం చంద్రబాబు అప్పగించిన బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తూ తనకు మించిన సహాయాన్ని అందిస్తూ తోడుగా ఉంటున్నారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం పోరాడుతున్న వ్యక్తి తమ నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ఈ వరదలు నిజంగా మానవ తప్పి దమేనని, ఇందుకు గత ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో బుడమేరు, పోలవరం, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులు పట్టించుకోకపోగా తమపై నిందలు వేయడం పులి వెందుల ఎమ్మెల్యేకే చెల్లిందని వ్యాఖ్యానించారు. వరదలు పూర్తిగా తగ్గి జన జీవనం సాధారణ స్థితికి వచ్చేదాకా సహాయక చర్యలు కొనసాగుతాయని తెలిపారు.



## మట్టి గణపతిని పూజిద్దాం

- ప్రజలకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు పిలుపు



అమరావతి(చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని రాష్ట్ర ప్రజలకు శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పిలుపు ఇచ్చారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలందరూ ముందుకు రావాలన్నారు. వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి పూజను ప్రోత్సహిస్తూ, ఎక్స్‌లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు పోస్ట్ చేశారు. మట్టిలో పరమాత్మను దర్శించే అద్భుతమైన తత్వదర్శనం, యోగదర్శనం పార్థివ గణపతి పూజలో ఉన్నది గనుక వినాయక చవితికి గణపతిని మట్టితో తయారు చేయాలని పురాణాది శాస్త్రాలు సూచిస్తున్నాయన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినాయక చవితికి మట్టి గణపతిని మాత్రమే పూజిద్దాం అని రాష్ట్ర ప్రజలను స్పీకర్ అయ్యన్న పాత్రుడు పిలుపునిచ్చారు. అదే విధంగా వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెడికల్ కాలేజీలపై
# జగన్‌రెడ్డి దుష్ప్రచారం

- అధికారంలో ఉన్నపుడు నిర్మాణాలు గాలికొదిలిన వైనం
- ఇప్పుడు.. ప్రయివేట్ పరమంటూ కూటమిపై ఫేక్ ప్రచారం
- వైఫల్యాలు కప్పిపుచ్చేందుకే దిగజారుడు రాజకీయం...



అమరావతి(చైతన్య రథం): ప్రతిపక్ష హోదా కూడా రాని స్థాయి ఓటమిని ప్రజలు కట్టబెట్టినా జగన్మోహన్ రెడ్డికి సిగ్గు రావడంలేదు. తాను పేటెంట్ పొందిన అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. అవినీతి,అరాచకం, విధ్వం సం, హింసే పునాదులుగా జగన్మోహన్‌రెడ్డి నీచ రాజకీయాలు చేయడం రోత పుట్టిస్తోంది. ప్రజల జీవన విధానాన్ని అనునిత్యం ప్రభా వితం చేసే వైద్యరంగాన్ని గడిచిన ఐదేళ్లలో తన అసమర్థ పాలనతో భ్రష్టుపట్టించిన జగన్మోహన్ రెడ్డి.. మెడికల్ కాలేజీల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నాడు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల పై అబద్ధాల సాక్షిలో నిత్యం దుష్ప్రచారం చేస్తూ దిగ జారుడు తనాన్ని బయట పెట్టుకుంటున్నాడు. గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి నిర్లక్ష్యమే కొత్త మెడికల్ కాలేజీలకు శాపమైంది. 17మెడికల్ కాలేజీలు తెస్తున్నా మంటూ ఐదేళ్లూ అరచేతిలో వైకుంఠం చూపించిన జగన్‌రెడ్డి, ఆచరణలో వాటి నిర్మాణాన్ని కోమాలోకి నెట్టేశాడు. ప్రతిపక్షంలోకి వచ్చాక ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడు. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలను ప్రభుత్వ- ప్రయివేట్ భాగస్వామ్యంలో నిర్వహించేందుకు గుజరాత్ మోడల్‌ను అధ్యయనం చేయమని కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచిస్తే.. అదేదో నేరమన్నట్టు జగన్మోహన్‌రెడ్డి హడావుడి చేయడం అజ్ఞానానికి నిదర్శనం. అలాగే తాను ఐదు మెడికల్ కాలేజీలు తెచ్చేశానని, ఎన్డీయే ప్రభుత్వం మాత్రం మరో ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభంకాకుండా అడ్డుపడుతోందని, ప్రయివేట్‌కు కట్టబెట్టేందుకు సిద్ధపడినట్టు జగన్ విషపత్రిక సాక్షిలో తప్పుడు కథనాలు వండటం విడ్డూరం.

### జగన్‌రెడ్డి విషవలలో చిక్కిన మెడికల్ కాలేజీలు

2023-24లో అనుమతి పొందిన విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, పిడుగురాళ్ల, మచిలీపట్నం మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లకు అయిష్టంగానే ఓకె చెప్పిన జాతీయ వైద్య మండలి.. తరువాత మాత్రం ప్రవేశాలను తిరస్కరించింది. పాడేరు, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లో కళాశాలల నిర్మాణాలను పరిశీలించిన బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. మెడికల్ కాలేజీలు తెచ్చేస్తున్నామంటూ జగన్ రెడ్డి ప్రచారార్భాటమైతే చేశారు కానీ కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు. వైద్య సిబ్బంది నియామకాలపై దృష్టిపెట్టలేదు.కాంట్రాక్టర్లకు రూ.200 కోట్లకు పైగా బకాయిలు పెట్టడంతో వారు మధ్యలోనే నిర్మాణాలు వదిలి వెళ్లిపోయారు.ఈ వైఫల్యాలు బయట పడకుండా ఎన్డీయే ప్రభుత్వంపై నెపం నెట్టేందుకు ప్రయత్నించడం జగన్‌రెడ్డి కుటిల రాజకీయాన్ని తెలియజేస్తోంది.

### వైద్యవిద్యకు ఎన్టీఆర్, చంద్రబాబు ఎనలేని సేవలు

అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో 1986లో విజయవాడకు హెల్త్ యూనివర్సిటీ తెచ్చారు. అలాగే అమెరికా నుంచి ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావును స్వదేశానికి రప్పించి హైదరాబాద్ నిమ్స్‌కు డైరెక్టర్‌ను చేసి ఆస్పత్రిని తీర్చిదిద్దారు. జిల్లాకో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది చంద్రబాబు. ప్రభుత్వ ప్రైవేటు కలిపి 22 మెడికల్ కాలేజీలతోపాటు కేంద్రంతో మాట్లాడి మంగళగిరిలో ఎయిమ్స్, తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తెచ్చిన ఘనత చంద్రన్నదే. 2015లో కేంద్రం నుంచి చంద్రబాబు ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చి మంగళగిరిలో 197 ఎకరాల భూమి కేటాయించారు. చంద్రబాబు ముందుచూపుతో తీసుకొచ్చిన ఎయిమ్స్‌కు కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచీ రోగులు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. కానీ జగన్‌రెడ్డి అదే ఎయిమ్స్‌కు గుక్కెడు నీరివ్వకపోగా, ఆస్పత్రి రహదారి నిర్మాణం పూర్తికాకుండా ఆటంకాలు సృష్టించాడు. ఇప్పుడేమో మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరమంటూ దుష్ప్రచారం చేస్తుండటం.. జగన్ కపట రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం.

# అతడే.. ఒక సైన్యం!

> పాలనాదక్షకుడిగా గుర్తింపు పొందినవారే ప్రజాహృదిలో చిరస్థాయిగా ఉంటారు. అలా.. ఉమ్మడి ఏపీలో సంక్షేమ పథకాల అధ్యుడిగా, సామాన్యులకు ఆరాధ్యదైవంగా ఎన్టీఆర్ నిలిస్తే... అభివృద్ధి, ఐటీ, సంస్కరణలకు పెట్టిందిపేరుగా చంద్రబాబు నిలిచారు. విభజిత ఆంధ్రలోనూ తనకు సాటి తానేననిపించుకున్నది చంద్రబాబే. ఉత్తమ పాలకుడిగా, నవ్యాంధ్ర నిర్మాతగా ప్రజా హృదయంపై చెరగని ముద్ర వేశారనడానికి -2024 ఎన్నికలే సజీవ సాక్ష్యం. అడ్మినిస్ట్రేషన్‌కు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అనడానికి ఉమ్మడి, విభజిత రాష్ట్రంలో లెక్కలేనన్ని ఉదంతాలు. ప్రకృతి విపత్తు బుడమేరు వరదలో చిక్కుకున్న బెజవాడను ఆపద్బాంధవుడిలా ఆదుకున్న ఘట్టం.. మరోసారి చంద్రబాబు పాలనాదక్షతకు అగ్రపీఠమేసింది.



సరిగ్గా వారం క్రితం.. రెండురోజులపాటు ఎడ తెరిపిలేని కుంభవృష్టి ఉమ్మడి కృష్ణాను అతలాకుతలం చేసింది. కృష్ణా క్యాచ్‌మెంట్ ఏరియాలో భారీ వర్షాలతోపాటు.. బుడమేరుకు వాగులు, వంకలనుంచి ప్రవాహం పోటెత్తడంతో కట్టలు తెంచుకున్న వరద నగరంపై విరుచుకుపడింది. ఫలితంగా -నగరం జలదిగ్బంధమైంది.క్రైసిస్ మేనేజ్‌మెంట్‌లో దిట్ట అయిన చంద్రబాబు.. ముంచుకొచ్చిన ముప్పును వేగంగా అం చనా వేయగలిగారు. హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్‌లతో ఏపీ ఎస్‌డీఎమ్‌ఏ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ మేనే జ్మెంట్ అథారిటీ)లో సమావేశమై పరిస్థితిని సమీక్షిస్తూనే.. ఆపరేషన్ ఫ్లడ్‌ను రూపొందించారు. వరదను ఎదుర్కో వాలంటే -వరదలోనే ఉండాలనుకున్నారు. 'ఆపరేషన్ ఫ్లడ్'లో ఇదీ చంద్రబాబు తీసుకున్న తొలి నిర్ణయం. వెంటనే -ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌ను క్యాంపు కార్యాలయంగా ప్రకటించారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకూ.. అక్కడే ఉన్నారు. అక్కడే తిన్నారు. అక్కడినుంచే క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లారు. అక్కడే విశ్రమించారు. అధికారులతో అక్కడే సమీక్షలు జరిపారు. సీఎం ఆదేశాలతో ఎస్డీఆర్‌ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్) రంగంలోకి దిగింది. కేంద్రానికి పరిస్థితిని వివరించి.. ఎన్డీఆర్‌ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్)ను రంగంలోకి దించారు. సహాయక చర్యలను ముమ్మరం చేస్తూనే.. ఆర్మీని సైతం ఇవ్వాలంటూ కేంద్రంతో మాట్లాడారు. ఉత్పాత పరిస్థితిని చంద్రబాబు సమర్థంగా వివరించడంతో.. హెలీకాప్టర్లూ రంగంలోకి దిగాయి. ఎస్డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ బోట్లు సరిపోకపోవడంతో మత్స్యశాఖ నుంచీ వందలాది బోట్లను వరద ప్రభావిత ప్రాంతాలకు తెచ్చారు. వరదలో చిక్కుకున్న ప్రజలకు ఆహారం, తాగునీరు అందిస్తూనే.. ప్రకృతి ఉత్పాతంలో భారీ ప్రాణనష్టం సంభవించకుండా చంద్రబాబు తీసుకున్న చర్యలు, నిర్ణయాలూ అద్భుత ఫలితాలే ఇచ్చాయి. లోతట్టునున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడంలో.. సీఎంగా చంద్రబాబు కఠోర శ్రమ ఫలించింది. బోట్లు వెళ్లలేని ఇరుకైన ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహారం, మంచినీటిని అందించడం.. విపత్తు నివారణ సమయంలో చంద్రబాబు ఆలోచనా విధానానికి గీటురాయి. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనుసరించిన ప్రణాళికా విధానం, వేగం, కఠోర శ్రమను అభినందించకుండా ఉండలేం' అంటూ కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలు చాలు -'అతడే ఒక సైన్యం' అంటూ రాష్ట్ర ప్రజలు మురిసిపోవడానికి!

## 24/7 అందుబాటులో కమాండ్ కంట్రోల్ రూమ్

సీఎం చంద్రబాబు తీసుకున్న మరో కీలక నిర్ణయం కమాండ్ కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు. పోలీస్, విప త్తుల నిర్వహణ, మున్సిపల్ శాఖలతోపాటు కలెక్టరేట్ లో కాల్‌సెంటర్లు ఏర్పాటుచేసి ప్రజలనుంచే సమాచా రం తీసుకున్నారు. అంతవేగంతో వార్డుల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, వారి ఫోన్ నంబర్ల ను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ప్రాణనష్టం సంభవించకుండా.. నెట్‌వర్క్ ఆపరేటింగ్ బాధ్యతలను యువ మంత్రి నారా లోకేష్‌కు అప్పగించా రు. సీఎం క్యాంపు కార్యాలయంగా మారిన కలెక్టరేట్ నుంచే వివిధ విభాగాల ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు, కమిషనర్లు, డైరెక్టర్లు, ఉన్నతస్థాయి అధి కారులందరినీ సమావేశపరచి.. మంత్రి లోకేష్ సారథ్యంలో 'ఆపరేషన్ ఫ్లడ్' మొదలైంది. సీఎం వేగవంతమైన నిర్ణయాలు ఖచ్చితమైన ఫలితాలు ఇచ్చాయనడానికి -భయవిహ్వల పరిస్థితినుంచి సాధారణ స్థితికి చేరిన వరద బాధితులే నిలువెత్తు నిదర్శనం.

## బుడమేరు గండ్లు పూడ్చడంలో కఠోర దీక్ష

బుడమేరు కుడిగట్టుకు ఎనిమిది, ఎడమ గట్టుకు మూడు గండ్లు పడ్డాయి. ఇది ఐదేళ్ల వైసీపీ పాలనా పాపాల ఫలితం. విజయవాడ సిటీ పీకల్లోతు కష్టాల్లో పడటానికి ప్రధాన కారణం కూడా. భారీ వరదకు మూలంపై దృష్టిపెట్టిన చంద్రబాబు.. తక్షణమే మంత్రులు నిమ్మల రామానాయుడు, నారా లోకేష్‌కు గండ్లుపూడ్చే బాధ్యతలు అప్పగించారు. సీఎం ఆదేశాల మేరకు క్షేత్రస్థాయికి వెళ్లిన మంత్రులు, గండ్లు పూడ్చే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సడలని సంకల్పంతో బుడమేరు గండ్లకు గట్టుకట్టడంలో సీఎం, మంత్రులు కఠోర దీక్ష ఫలించింది.

## వరదకు ఎదురెళ్లిన చంద్రబాబు..

ప్రజలు కష్టంలో ఉన్నారంటే.. ప్రకృతి సవాళ్లకు ఎదురెళ్లడం చంద్రబాబుకు కొత్తకాదు. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో అందుకు ఎన్నో ఉదంతాలు, ఘట్టాలు లేకపోలేదు. ఈసారీ అలాంటి దృశ్యాలే తారసపడ్డాయి. వరద ముంచెత్తుతున్నా, ప్రవాహ వేగానికి వంతెనలు ప్రమాదకర స్థితిలో పడినా.. రైల్వే వంతెనలపై రైళ్లు తిరుగుతున్నా.. ముఖ్యమంత్రికి అవేమీ కనిపించలేదు, కష్టంలోవున్న ప్రజలు తప్ప. అందుకే -రేయింబవళ్లు వరద పరిస్థితికి ఎదురెళ్లారు. తాను కనిపిస్తే.. కష్టంలోవున్న ప్రజలకు కొండంత ధైర్యమని నమ్మారు. ఒకపక్క క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజలను కలుస్తూ.. మరోవైపు పరిస్థితి తీవ్రతపై అధికారులతో సమీక్షలు జరుపుతూ.. ఇంకోపక్క కేంద్రానికి పరిస్థితిని వివరిస్తూ.. అన్నీ తానై నడిపించడం చంద్రబాబుకే సాధ్యమైంది. సీఎం హోదాను, అనుసరించాల్సిన కాన్వాయ్‌ని దూరంపెట్టి.. రెండు రోజులు ప్రొక్లెయినర్‌పైనే పర్యటనలు జరిపారంటే.. నాయకుడిగా బాబు సంకల్పానికి హేట్సాఫ్. పడవలు, జేసీబీలు, ట్రాక్టర్లు, ఫంటులలో ప్రయాణిస్తూ.. వరద బాధితులకు ధైర్యాన్నిచ్చే వెలుగయ్యాడు. పాలనాదక్షుడు అన్న పదానికి నిలువుటద్దమై నిలిచారు చంద్రబాబు.

## బాబుకు బలమైన -టీమ్ సీబీఎన్

జలదిగ్బంధాన్ని ఛేదించడంలో సీఎం సంకల్పానికి వెన్నుముకలా నిలిచింది -టీమ్ సీబీఎన్. ఐటీ మంత్రి నారా లోకేష్, హోంమంత్రి వంగలపూడి అనిత, మున్సిపల్ మంత్రి నారాయణ, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్ మంత్రి గొట్టిపాటి, బీసీ సంక్షేమ మంత్రి సవిత, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారధి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, దాదాపు 30మంది ఎమ్మెల్యేలు వరద సహాయక చర్యల్లో విశ్వసనీయ పాత్ర పోషించారు. కేంద్రమంత్రులు కె. రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్లు ప్రత్యేక బాధ్యతలు నిర్వర్తించారు. మొత్తంగా.. సీఎం దిశానిర్దేశం మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా ట్రాక్టర్లు నడుపుతూ ఆహారం, మంచినీరు, పాల ప్యాకెట్లను ప్రజలకు అందించారు. విపత్కర పరిస్థితిని చక్కదిద్దడంలో ముఖ్యమంత్రికి ప్రధాన బలమయ్యారు. ఇక -వార్డుకొక ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించడం.. చంద్రబాబు తీసుకున్న అద్భుత నిర్ణయం. 64మంది ఐఏఎస్‌లు, జిల్లాస్థాయి, మండలస్థాయి, సచివాలయస్థాయి అధికారులు వరద సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు.

## బాబు పిలుపుతో వరదను మించిన సాయం...

'ప్రభుత్వం పిలుస్తోంది. రండి, కదలిరండి' అంటూ చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో రాష్ట్రం మొత్తం కదిలింది. వరదలో చిక్కుకుని ఆకలితో అలమటిస్తున్న బాధితులకు సాయం చేయమన్న బాబు పిలుపుతో -ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు స్వచ్ఛందంగా కదిలారు. బాబు పిలుపుతో బాధితుల ఆకలికి పరిష్కారం దొరికింది. కడుపు నిండింది. ముఖ్యంగా ప్రతికూల పరిస్థితినుంచి బయటపడగలమన్న ధైర్యం చిక్కింది. ప్రభుత్వం అందించే ఆహారపొట్లాలే కాదు, ప్రజలూ ఆహారం, మంచినీరు, బిస్కెట్లు, పాలు, పండ్లు స్వయంగా పంచారు. ప్రజల సాయం పోటెత్తిన వరదను అధిగమించింది. మరోపక్క -ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు, సెలబ్రిటీలు, ట్రస్టులు, ఎన్నారైలు.. వరదను మించిన విరాళాలిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. చంద్రబాబుపై ప్రజా నమ్మకానికి ఇదొక 'మెచ్చు'తునక!

## ఇళ్లకే నిత్యావసరాలు...

వరద బాధితులకు నిత్యావసరాలందించే ప్రక్రియ ఉద్యమంలా సాగుతోంది. రాష్ట్రం నలుమూలలనుంచీ వందలాది లారీలతో నిత్యావసరాలు విజయవాడ నగరానికి వచ్చేలా చేశారు. బియ్యం, కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, పంచదార, బంగాళదుంప వంటి సరుకులను ప్యాకింగ్ చేసి, రేషన్ వాహనాల ద్వారా ఇంటింటికీ పంపిణీ చేసే ప్రాసెస్‌కు శ్రీకారం చుట్టారు చంద్రబాబు. అదేసమయంలో రాష్ట్రం నలుమూలల నుంచీ కూరగాయలను విజయవాడకు రప్పించారు. వాహనాలనే మొబైల్ మార్కెట్లు చేసి.. ప్రధాన కూడళ్లు, వార్డు కేంద్రాల వద్ద పెట్టి.. కేవలం రూ.10 నుంచి రూ.20లోపు ధరలకే కూరగాయలు అందించే చర్యలు తీసుకున్నారు చంద్రబాబు . వరద బాధితులకు ఇది పెద్ద ఉపశమనం.

## వాయువేగంతో పారిశుధ్య పనులు

వరద తెచ్చిన బురదతో సతమతమవుతున్న ప్రజలకు.. చంద్రబాబు తన విజన్‌తో అండగా నిలిచారు. రాష్ట్రంలోని, పొరుగు రాష్ట్రాలనుంచీ ఫైరింజన్లను రప్పించి.. ఇళ్లు, రోడ్లమీద బురదను శు భ్రం చేయించే పనులు చేపట్టారు. రాష్ట్రవ్యాప్త పారిశు ధ్య కార్మికులను విజయవాడకు రప్పించి డ్రైనేజీ పూడిక, రోడ్లపై పేరుకున్న ఇతర వ్యర్థాలను శుభ్రం చేయించే పనులకు శ్రీకారం చుట్టారు. శానిటేషన్ ప్రక్రియలోనూ డ్రోన్లను వినియోగించేలా సీఎం చర్యలు తీసుకున్నారు. అనారోగ్యంపాలైన ప్రజలకు అందుబాటులో వార్డుల వారీగా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. నిత్యావసరాలతో పాటు 6 రకాలు అత్యవసర మందులను పంపిణీ చేసేలా చంద్రబాబు ఆదేశాలిచ్చారు. అదీ -సీఎం చంద్రబాబు పాలనాదక్షత. ప్రజాహృదిలో చిరస్థాయిగా నిలిచే నాయకుడు చంద్రబాబు.

- మునీంద్ర కొడాలి, పొలిటికల్ అనలిస్ట్

# బుడమేరును కబ్జా చేసి జగన్‌రెడ్డి అనుచరుల వ్యాపారం

- వారి ఆక్రమణలతోనే నేడు వరద నగరాన్ని ముంచెత్తింది
- ఈ విపత్తులకు కారణం నాటి అరాచక పాలన ఫలితమే
- పోలవరం, వెలిగొండ, పట్టిసీమ, ప్రాజెక్టులను విస్మరించారు
- నాడు వరదలొస్తే గాల్లో తిరుగుతూ గాలికి వదిలేశారు
- వరదల్లో బురద రాజకీయాలు చేయడం బాధాకరం
- ఐపీఆర్, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ(చైతన్యరథం): మ్యాన్ మేడ్ డిజాస్టర్‌లకు జగన్‌రెడ్డి అరాచక పాలనే నిదర్శన మని సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మానవ తప్పిదం వల్లనే వరదలు ముంచెత్తి పెద్దఎత్తున ఆస్తి, ప్రాణనష్టం జరిగిన విషయం వాస్తవమని చెప్పిన మంత్రి ఆ తప్పిదానికి ప్రధాన కారణం జగన్‌రెడ్డి అని ధ్వజ మెత్తారు. దేవతలు, రుషులు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసులు వచ్చి వాటిని భగ్నం చేసిన విధంగా 2014-19 మధ్య టీడీపీ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను ధ్వంసం చేయడ మే మ్యాన్ మేడ్ డిజాస్టర్ అని పేర్కొన్నారు. 70శాతం పూర్తయిన పోలవరం, వెలిగొండను ఐదేళ్ల పాటు పక్కన పెట్టడం, పట్టిసీమను పట్టించుకోక పోవడం, సాగునీటి ప్రాజెక్టులను తట్ట మట్టి వేయకపోవడం వంటివన్నీ జగన్ చేసిన మానవ తప్పిదాలేనని వివరించారు. జగన్ సృష్టించిన విపత్తులకు అంతే లేదని, కాలువ గట్లపై యథేచ్ఛగా మట్టి తవ్వకాలు, నిషేధిత ప్రాంతాల్లో ఇసుక తవ్వకాల వల్ల ప్రజలు పెద్దఎత్తున నష్టపోయారని వ్యాఖ్యానించారు. విపత్తు సంభవిస్తే నాయకుడు ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించి వారికి అన్ని విధాలా అండగా నిలబడాలే తప్ప వరదల్లో కూడా బురద రాజకీయాలు చేయడం బాధాక రమన్నారు. ప్రతి కుటుంబానికి తండ్రి ఏ విధంగా అండగా నిలబడతాడో వరద బాధితుల కు చంద్రబాబు అదేవిధంగా రేయింబవళ్లు పనిచేస్తూ భరోసా కల్పించారని తెలిపారు.

### జగన్ సృష్టించిన మ్యాన్‌మేడ్ డిజాస్టర్లు

2019 ఆగస్టులో చంద్రబాబు ఇల్లు ముంచడానికి ప్రకాశం బ్యారేజ్‌లో పడవ వదిలి నీటి ప్రవాహాన్ని అడ్డుకున్నారు. నేడు వరదల్లో ప్రకాశం బ్యారేజ్ 69వ గేట్ ధ్వంసం చేసిన 5 పడవల్లో 4 పడవలపై వైసీపీ రంగులు ఉన్నాయి. దీనిని ఏమని అర్థం చేసుకోవాలి. 2021లో పింఛా ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి జగన్ ఆధ్వర్యంలో ఇసుక మాఫియానే కారణం. 2021లో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 44 మంది చనిపోయి వేలాదిమంది నిరాశ్రయులవడానికి కారణం ఇసుక మాఫియా. 2023 డిసెంబరులో గుండ్లకమ్మ ప్రాజెక్టు లో రెండో గేటు కొట్టుకుపోవడం, 2023 ఆగస్టులో పోలవరం గైడ్ బండ్ కుంగిపోవడం వంటివన్నీ జగన్ చేసిన మానవ తప్పిదాలు. గేట్లకు గ్రీజు కూడా పెట్టకుండా జగన్ చేసిన తప్పులే నేడు ప్రజలకు శాపాల్లా మారాయి. వరదల వల్ల ప్రజలు నష్టపోయినా ఆదుకోలేదు. కోనసీమలో వరదలు వస్తే కుళ్లిపోయిన 3 టమోటాలు, కిలోబియ్యం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ప్రజలు వరదల్లో ఉంటే నాడు గాల్లో తిరుగుతూ ప్రజలను గాలికి వదిలే శారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం, పట్టిసీమ, బుడమేరు, హంద్రీ-నీవాతో పాటు అనేక కాలువ కట్టలపై మట్టి కూడా తరలించి ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు పెను విపత్తులా జగన్ మారారని ధ్వజమెత్తారు.

### బుడమేరు వరదకు జగన్‌రెడ్డి అండ్ కో కబ్జాలే కారణం

1995లో తీసుకున్న నిర్ణయాలను ఇప్పటి బుడమేరు వరదకు ముడిపెట్టడం అంబటి రాం బాబు నటనా చాతుర్యానికి నిదర్శనం. బుడమేరుమ నేరుగా కృష్ణా నదిలో కలిపాల్సింది.. కేవలం చంద్రబాబు ఇతు మునుగుతుందని కలపలేదనడం వారి అవివేకమని మండిపడ్డారు. విజయవాడ నగర పరిధిలో బుడమేరు కాలువ సుమారు 11 కి.మీ ప్రవహి స్తోంది. భవానీపురం, అజిత్‌సింగ్ నగర్, అయోధ్య నగర్, పాయకాపురం తదితర ప్రాంతా ల్లో ప్రవహించే ఈ కాలువ చుట్టుపక్కల కబ్జాలకు పాల్పడ్డ నాటి వైసీపీ మంత్రులు, ఎమ్మె ల్యేలు వారి నాయకుడు జగన్ రెడ్డే ఈ వరదలకు కారణం. బుడమేరు నుంచి 37,555 క్యూసెక్కుల వరద నీటిని కృష్ణానదికి తరలించడానికి 2017-18లో టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టి రూ.150 కోట్లు ఖర్చు చేస్తే 2020లో జీవో నెం.365 జారీ చేసి పనులు ఆపేయించింది జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. బుడమేరు అనుకుని ఉన్న స్థలాలను కబ్జా చేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమ లేఅవుట్లు వేసి గజం రూ.30 వేల నుంచి రూ.50 వేలకు అమ్మింది జగన్‌రెడ్డి అనుచరులు కాదా? అని ధ్వజమెత్తారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే బుడమేరు ఆధునికీకరణ పనులను ఆపేసి కమీషన్ల కోసం కాంట్రాక్టర్‌ను మార్చి ఐదేళ్ల పాటు పనులు పూర్తి చేయకపోయినా అతడికి పూర్తి స్థాయి బిల్లులు చెల్లించి పెద్ద తప్పిదానికి పాల్పడ్డారని తెలిపారు. బుడమేరులో రూ.500 కోట్ల విలువ చేసే 600 ఎకరాలను జగన్ మనుషులు అన్యాక్రాంతం చేశారు. 2022లో బుడమేరుకు గండిపడిన విషయం జగన్ దృష్టికి రైతులు తీసుకువెళ్లినా పట్టించుకోలేదు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం ఒక తప్పిదమైతే గతంలో ఉన్న ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం మరో తప్పిదమని వ్యాఖ్యానించారు. ఈ తప్పిదాలకు అంతే లేదన్నారు. గత ప్రభు త్వ ఐదేళ్ల కాలంలో కాలువలో పూడిక తీసే పనులకు, మరమ్మతులకు ఎంత ఖర్చు చేశారో వెల్లడించాలని ప్రశ్నించారు.

### బురద రాజకీయాలకు పెట్టింది పేరు జగన్‌రెడ్డి

వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరును సాక్షాత్తు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించిన విషయం గుర్తుంచుకోవాలి. ప్రభుత్వంలో లోపాలుంటే ఎత్తిచూపి నిర్మాణాత్మక సలహాలు ఇచ్చి బాధ్యతమైన ప్రతిపక్షంగా ప్రవర్తించాల్సింది పోయి బురద రాజకీయాలు చేయడం తగదని మండిపడ్డారు. అసెంబ్లీకి వచ్చి సమస్యలు ఎత్తి చూపాల్సిన చోట తోకముడిచి వెళ్లిపోతారని విమర్శించారు. తనకున్న పత్రిక, చానల్ ద్వారా బురద రాజకీయాలు చేయడం శోచనీయమన్నారు. బాధ్యతా రాహిత్యంతో వ్యవస్థలను ధ్వంసం చేసిన వ్యక్తి జగన్ అని ధ్వజమెత్తారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కష్టపడుతున్న చంద్రబాబుపై బురదజల్లడం సరికాదన్నారు. ప్రజలందరికీ భరోసా కల్పించి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## తెలుగు ప్రజలకు బాలకృష్ణ వినాయక చవితి శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): వినాయక చవితి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలకు అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయుల ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటి. తల్లి రక్షణకు ప్రాణమిచ్చి, మాతృవాక్పరిపాలనా కొడుకుగా నిలిచి, తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన 'వినాయకుడు' పూజనీయుడు. వినాయకుని ఆశీస్సులుంటే, ప్రతికార్యం విజయవంతం అవుతుందని భావిస్తూ ఆ గణనాథుని సేవించుకొంటాం. భాద్రపద శుక్ల చతుర్థి సందర్భంగా మొదలయ్యే వినాయక చవితి వేడుకల్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని కోరుకొంటూ, నా హిందూపూర్ ప్రజలకు, ఉభయ తెలుగు రాష్ట్రాలు.. దేశ విదేశాల్లోని తెలుగువారందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో బాలకృష్ణ పేర్కొన్నారు.

## వరద ప్రాంతాల్లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యటన







విజయవాడ (చైతన్యరథం): బుడమేరు ముంపు ప్రాంతమైన విజయవాడ అజిత్‌సింగ్ నగర్, లూనా సెంటర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్య టించారు. వరద నీటిలో బోటులో ఆయా ప్రాంతాలను సందర్శించి అందుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. బాధితులకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ కోసం అధికార యంత్రాంగానికి ఆదేశాలిచ్చారు. ప్రతిఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

చైతన్యరథం

# భోగాపురం విమానాశ్రయం పనులు 40 శాతం పూర్తి

## ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్టుగా తీర్చిదిద్దుతాం: కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు



భోగాపురం(చైతన్యరథం): విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇప్పటికే 40 శాతం పనులు పూర్తి అయ్యాయని, విమానాశ్రయ నిర్మాణాన్ని ఆరు నెలల ముందే పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనుల స్థితిగతుల గురించి అధికారులను, జీఎంఆర్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రన్ వే, టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు విలేకరులతో మాట్లాడుతూ, 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు జిల్లా యంత్రాంగం, స్థానికులు నుంచి కూడా సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో ప్రతినెలా విమానాశ్రయ నిర్మాణ పనులు పరిశీలిస్తున్నామని చెప్పారు. గత నెలలో పరిశీలించే సమయానికి సుమారు 36 శాతం పనులు జరిగాయని, ప్రస్తుతం దాదాపు 40 శాతం వరకు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, అత్యాధునిక నమూనాతో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విమానాశ్రయంగా దీనిని తీర్చిదిద్దుతామన్నారు. భూములు ఇచ్చిన నిర్వాసితులకు అన్నివిధాలా న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఎయిర్‌పోర్టు పూర్తయితే ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచం నలుమూలల నుంచీ ఇక్కడ ఉద్యోగాలు చేసేందుకు తరలి వస్తారని చెప్పారు. దేశంలో పౌర విమానయాన రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందనీ, పదేళ్ళ క్రితం 74 ఎయిర్‌పోర్టులు ఉండగా, ప్రస్తుతం 157 కి పెరిగాయని చెప్పారు. భవిషత్ లో వీటి సంఖ్య 400 కు చేరుతుందని తెలిపారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. ఆయన మొదటి రోజు నుంచే కలెక్టరేట్‌ను క్యాంప్ ఆఫీసు గా చేసుకొని సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రకృతి విపత్తులను కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాధ్యతా రహితంగా, రాజకీయం చేస్తున్నారని అన్నారు. నష్టాన్ని అంచనా వేసిన వెంటనే, వరద బాధితులను ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు.

ఈ పర్యటనలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం నాగ మాధవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్, జీఎంఆర్ సీఈవో మనోమే రాయ్, సిడివో ఎం. కోటేశ్వరరావు, ఆర్డీఓ ఎంవి సూర్యకళ, తహసీల్దార్ సురేష్, ఇతర అధికారులు, జీఎంఆర్, ఎల్ అండ్ టి సంస్థల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.







# ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల ప్రజలను తరలించాలి

**- కృష్ణా కలెక్టర్ ఆదేశం**

మచిలీపట్నం (చైతన్యరథం): బుడమేరు ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి బుడమేరు వరద పరిస్థితి పై కలెక్టర్ సమీక్షించారు. బుడమేరు, రైవస్, బందరు, కె.ఈ.బి. బంటుమిల్లి కాలువల ప్రవాహం గురించి రేఖా చిత్రపటం ద్వారా జిల్లా కలెక్టర్‌కు జలవనరుల శాఖ డిఈ సూర్య భరత్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బుడమేరులో వరద నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున మరో 4, 5 గ్రామాల ప్రజలను కూడా వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రుద్రపాక, జొన్నపాడు, నందివాడ, ఇలపర్రు, గాజులపాడు గ్రామాల్లోని ప్రజలను వెంటనే ప్రత్యేకమైన బస్సులు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాలైన వీకేఆర్ వీఎన్‌బి కళాశాల, గుడివాడ మినీ బైపాస్ లో ఉన్న బర్న్ బాస్ శాంతి గిరి ఆశ్రమానికి తీసుకురావాలన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. బుడమేరు ఉప్పొంగి గ్రామాల్లోకి నీరు వస్తుంటే ప్రజలు అక్కడే ఉండటం క్షేమం కాదని, ప్రభుత్వం పిలుపు మేరకు ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలి వచ్చేందుకు సిద్ధం కావాలని, పరిస్థితి విషమించేంతవరకు ఆగరాదని ప్రజలకు తెలియజేసి వారిని అక్కడి నుండి తీసుకుని రావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డీఓ పి పద్మావతి, తహసిల్దారు మల్లిక, ఎంపిడి లు సంగీతరావు నారాయణస్వామి, తదితర అధికారులు పాల్గొన్నారు.

కాగా బంటుమిల్లి కాలువ సమీపంలోని పాతులూరు గ్రామ ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పెడన మండలం లంకల కలవగుంట గ్రామంలోని బంటుమిల్లి కాలువను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బంటుమిల్లి కాలువలో వరద నీటి ప్రవాహం పెరుగుతోందని కలెక్టర్‌కు అధికారులు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బుడమేరు నుండి వరద నీరు రాకుండా డైవర్షన్ కాలువ ద్వారా నీటిని మళ్లించే ప్రయత్నం చేయాలన్నారు. పాతులూరు గ్రామ ప్రజలను ఏదో రకంగా ఒప్పించి వారిని అక్కడి నుండి సురక్షిత ప్రాంతానికి తరలించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం కావలసినన్ని ట్రాక్టర్లను, ఇసుక మూటలు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.

# భారీ స్థాయిలో ఆహార పదార్థాల ప్యాకింగ్



**- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు**

**- ఒక్కో ప్యాకెట్‌లో ఆరేసి యాపిల్స్, బిస్కట్ ప్యాకెట్లు, రెండు లీటర్ల పాలు, మూడు న్యూడిల్స్ ప్యాకెట్లు, రెండు వాటర్ బాటిళ్లు**

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులకు పంపిణీ చేసేందుకు పలు రకాల ఆహార పదార్థాలను విజయవాడ నగర పాలక సంస్థ, జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా ప్యాక్ చేయిస్తున్నారు. నగరంలోని అమ్మ కళ్యాణ మండపం, సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజీలో ప్యాకింగ్ చేసి, వివిధ ప్రాంతాలకు పంపిస్తున్నారు. వరద బాధితులకు పంపిణీకి ప్రత్యేకంగా 5 రకాల తినుబండారాలు సిద్ధం చేస్తున్నారు. ఒక్కో ప్యాక్‌లో ఆరు యాపిల్స్, ఆరు బిస్కట్ ప్యాకెట్‌లు, రెండు లీటర్ల పాల ప్యాకెట్లు, మూడు నూడిల్స్ ప్యాకెట్లు, రెండు లీటర్ల వాటర్ బాటిల్స్ ఉంటున్నాయి. వరద బాధితుల్లో ప్రతి ఒక్కరికీ అందరికీ అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరు లక్షల ఆపిల్స్, ఆరులక్షల బిస్కట్ ప్యాకెట్లు, మూడు లక్షల వాటర్ బాటిల్స్, మూడు లక్షల లీటర్ల పాల ప్యాకెట్‌లు, నాలుగు లక్షల నూడిల్స్ ప్యాకెట్లను వరద బాధితుల కోసం వాలంటీర్లు, సిబ్బంది ప్యాకింగ్ చేస్తున్నారు.





చైతన్యరథం

# ప్రతి గడపకూ సాయం అందిస్తాం

- వరద ముంపు బాధితులకు మంత్రి కొల్లు భరోసా
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సాయం అందించిన మంత్రి
- సీఎం చంద్రబాబుపై జగన్ విమర్శలు నీచాతినీచమని మండిపాటు
- సీఎం నిద్రాహారాలు మాని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు
- ముంపు ప్రాంతాల్లో ఆరు రకాల నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నాం
- శరవేగంగా బుడమేరు గండ్ల పూడ్చివేత పనులు
- నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా చర్యలు
- కేంద్ర మంత్రి కూడా రైతుల విషయంలో ఉదారంగా ఉంటామన్నారు



విజయవాడ (చైతన్యరథం): వరదలతో నష్టపోయిన ఏ ఒక్కరు కూడా అసంతృప్తితో లేకుండా చూసుకుంటామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గన్నవరం నియోజకవర్గం పరిధిలోని అంబాపురం వరద ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి శుక్రవారం మంత్రి కొల్లు పర్యటించారు. వరద వచ్చిన రోజునుంచీ ముఖ్యమంత్రి చంద్రబాబు గత వారం రోజులుగా కలెక్టరేట్లోనే ఉంటూ సహాయ చర్యల్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అధికారుల్ని పరుగులు పెట్టిస్తూ ప్రతి బాధితుడికి అండగా నిలవాలనే లక్ష్యంతో శ్రమిస్తున్నారు. సీఎం స్వయంగా బుల్డోజర్లపై వరద నీటిలో తిరుగుతూ, మోకాలి లోతు నీటిలో నడుచుకుంటూ బాధితులకు సాయం అందేలా నిర్విరామంగా కృషి చేస్తున్నారని మంత్రి కొల్లు చెప్పారు.

**శరవేగంగా గండి పూడ్చివేత పనులు**

బుడమేరు కాలువపై విజయవాడ వైపుగా మూడు గండ్లు పడ్డాయి. వాటిలో ఇప్పటికే రెండు పూడ్చేశాం. ఆర్మీ సహాయంతో మూడో గండిని పూడ్చే పనులు శరవేగంగా సాగుతున్నాయి. గురువారం రాత్రి నుండి నీటి మట్టం పెరిగినా పూడ్చివేత పనులు ఆగడం లేదు. గత పాలకుల తప్పిదాలకు విజయవాడ నగరం అతలా కుతలమైపోయిందన్నది అక్షర సత్యం. బుడమేరును బాగు చేయకపోగా కట్టల్ని తవ్వుకుని ఆ మట్టిని అమ్ము కున్నారు. కట్టలను బలోపేతం చేయాలనే ఆలోచన చేయకుండా ఈ రోజు వచ్చి షో చేయడం సిగ్గుచేటు. గతంలో బుడమేరు వరదను కృష్ణాలో కలిపేందుకు ప్రణాళికలు రచించి, పనులు చేస్తే.. జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు ఆ పనుల్ని గాలికి వదిలేశాడు. ఇప్పుడొచ్చి హడావుడి చేస్తున్నాడని మంత్రి కొల్లు విమర్శించారు.

**బుడమేరు వరదలకు శాశ్వత పరిష్కారం**

ఆహారం, మందులు, తాగునీటిని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశాం. బాధిత ప్రజలందరికీ అందిస్తున్నాం. శుక్రవారం నుండీ 25 కిలోల బియ్యం, కందిపప్పు, వంటనూనె, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు అందిస్తున్నాం. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇప్పటికే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. రైతులందరికీ కేంద్రం నుండి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా వరి, పసుపు, కంద, అరటి, తదితర రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించాం. నష్టపోయిన పంట వివరాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లి పూర్తి స్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో బుడమేరు కాలువ వరదలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని కూడా భరోసా ఇచ్చారని మంత్రి కొల్లు చెప్పారు.

**వైసీపీ నేతల తీరు నీచం**

చంద్రబాబు వారం రోజులుగా కలెక్టరేట్లో ఉంటూ సహాయక కార్యక్రమాలు పర్యవేక్షిస్తుంటే.. జగన్ రెడ్డి సహా వైసీపీ నాయకులు నీచమైన విమర్శలకు తెరలేపారు. వరద బాధితుల విషయంలో స్వచ్ఛంద సంస్థలు, సామాన్యులు ఉదారంగా ముందుకొచ్చి సాయం చేస్తున్నారు. చివరికి చిన్న పిల్లలు కూడా తమ కిడ్డీ బ్యాంకులోని డబ్బు తీసుకొచ్చి విరాళంగా అందిస్తున్నారు. కానీ, వైసీపీ నాయకులు మాత్రం కనీసం పేదలకు పాల ప్యాకెట్టు కూడా పంచింది లేదు. విమర్శలు చేయడం తప్ప.. విరాళాల విషయంలో ముందుకు రాకపోవడం సిగ్గుచేటని మంత్రి కొల్లు దుయ్యబట్టారు.

వరద బాధితుల వివరాలన్నీ సమగ్రంగా సేకరిస్తున్నాం. ఇప్పటికే మరణించిన వారి కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున చెక్కులు అందించాం. మూడు డివిజన్లకు ఒక ఐఏఎస్ అధికారి, సీనియర్ నాయకుడు, సచివాలయ సిబ్బంది, ఇతర కార్యకర్తల్ని రంగంలోకి దించాం. ఇంటింటికీ ఆహారం అందించడం నుండి.. జరిగిన నష్టం వివరాలు సేకరిస్తున్నాం. విద్యుత్ లైన్లను 90శాతానికి పైగా పునరుద్ధరించాం. వందలాది వాటర్ ట్యాంకర్లతో మంచినీరు సరఫరా చేస్తున్నాం. మున్సిపాలిటీ పరిధిలోని వాటర్ బెడ్స్ క్లీన్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చాం. ఫైరింజన్లు పెట్టి వీధులు, ఇళ్లను శుభ్రం చేయిస్తున్నామని మంత్రి కొల్లు చెప్పారు.

**జగన్ విమర్శలు హాస్యాస్పదం**

విపత్తుల్ని ఆపలేం. కానీ నష్టాన్ని నివారించొచ్చన్నది చంద్రబాబు నాయుడు ప్రణాళిక. ఆయన ఆలోచనల మేరకు ముందుకు వెళ్లాం. బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ కంపెనీల సిబ్బందితో సమావేశమై బాధితులను వేధించొద్దని సూచించాం. చంద్రబాబు పనితీరు, చొరవ చూసిన ప్రజలు.. ఇలాంటి ముఖ్యమంత్రి దొరకడం అదృష్టమని భావిస్తున్నారు. హుధూద్, తిత్లీ లాంటి తుపాన్ల సమయంలో కనీసం కన్నెత్తి చూడని జగన్ రెడ్డి.. ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదం. 10వేల క్యూసెక్కుల సామర్థ్యం కూడా లేని బుడమేరుకు 30 వేల క్యూసెక్కులకు పైగా వరదొచ్చింది. కృష్ణా నది చరిత్రలోనే అత్యధికంగా 11.40 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. దీన్ని కూడా మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ అని జగన్ రెడ్డి వ్యాఖ్యానించడం సిగ్గుచేటు. సహాయం చేయడానికి ముందుకు రాకపోగా.. బురద రాజకీయాలు చేస్తే.. ప్రజలు వారి ముఖాన బురద కొట్టడం తథ్యమని మంత్రి కొల్లు స్పష్టం చేశారు.







## పునరావాస కేంద్రాలను పరిశీలించిన మంత్రి సంధ్యారాణి





విజయవాడ (చైతన్యరథం): విజయవాడలోని 18,19,20 డివిజన్లలోని పునరావాస కేంద్రాలను శుక్రవారం రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పరిశీలించారు. బాధితులందరికీ ఆహారం అందుతోందా అని తెలుసుకున్నారు. ఇళ్లలో ఉన్న మురికిని శుభ్రం చేసేందుకు పెద్ద ఫైర్ ఇంజన్లు, మినీ ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నారని మంత్రి తెలిపారు. నిత్యావసరాల సరుకుల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాలువల్లో మురుగు, రోడ్లపై చెత్త తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్ చల్లాలని, ఫాగింగ్ నిర్వహించాలని పారిశుధ్య కార్మికులకు స్పష్టం చేశారు. ఇప్పటికే అన్ని వార్డు సచివాలయాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు.



## ఐదు రోజుల్లో 10 లక్షల మందికి ఆహారం అందించిన అక్షయపాత్ర



అమరావతి: గత ఐదు రోజులుగా సుమారు 10 లక్షల మంది వరద బాధితులకు ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ, గుంటూరు ప్రెసిడెంట్ వంశీదాస ప్రభు చెప్పారు. దివీస్ ల్యాబ్, ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో బాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు, ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే ఇంత మందికి ఆహారం అందించగలిగామన్నారు. తాము ఎంత ఆహారం వండినా.. దానిని సక్రమంగా బాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు ఆహారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# వరద బాధితులకు సాయం అందించడంలో జగన్ పాత్ర శూన్యం

◆రిటైనింగ్ వాల్ నిర్మాణ ఘనత తనదేనన్న విష ప్రచారానికే జగన్ పరిమితం

◆మండిపడ్డ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్



నెల్లూరు (చైతన్యరథం): వరద బాధితులకు సాయం అందించడంలో జగన్ పాత్ర శూన్యమని, విజయవాద రిటైనింగ్ వాల్ నిర్మాణ ఘనత తనదేనన్న విష ప్రచారానికే జగన్ పరిమితమైయాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులకు సాయం చేసేందుకు అనుక్షణం శ్రమిస్తున్న కూటమి నేతలు ఒకవైపు ఉంటే, సాయం చేయకపోగా సహాయక చర్యలను విమర్శిస్తూ బురద చల్లే వాళ్లు మరొక వైపు ఉన్నారని అన్నారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీద రవిచంద్రయాదవ్ మాట్లాడుతూ... వరదల్లో సర్వం కోల్పోయినా, పీకల్లోతు నీళ్ళలో మునిగినా వారిలో అణువంత ఆత్మస్థైర్యం కూడా చెక్కుచెదరలేదంటే అందుకు కారణం చంద్రబాబేనన్నారు. 72 గంటల పాటు సమీక్షలు, క్షేత్ర స్థాయి పర్యటనలు, అధికార యంత్రాంగంతో పాటు తెలుగుదేశం పార్టీ, కూటమి శ్రేణులను అప్రమత్తం చేసి బాధితులను ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా శ్రమించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. తాను రిటైనింగ్ వాల్ కట్టబట్టే విజయవాడ మిగిలి ఉందనే జగన్‌రెడ్డి వ్యాఖ్యలు విని ఒక్క విజయవాడే కాదు రాష్ట్రమే నిర్ఘాంతపోతోందని, బాధితులను ఆదుకోవడం మానేసి రిటైనింగ్ వాల్ దగ్గర నిల్చొని తాను చేయని పనికి సత్కారాలు, సన్మానాలు చేయించుకోవడం ఒక్క జగన్మోహన్‌రెడ్డికే చెల్లిందన్నారు. కృష్ణా నది వరద రక్షిత గోడలను (ఫేజ్ -1 నిర్మాణాలను) తెలుగుదేశం పార్టీ పూర్తి చేస్తే, తదనంతరం అధికారంలోకి వచ్చిన జగన్... రెండేళ్ల వరకు ఒక్క మీటరు నిర్మాణం చేపట్టిన పాపాన పోలేదన్నారు. బుడమేరు కాలువలో ఆక్రమణలు, మట్టి, ఇసుక, గ్రావెల్ వ్యాపారాలు తప్పితే ఒక లక్ష రూపాయల అభివృద్ధి పనులను చేసినట్టు వైసీపీ నేతలు చూపగలరా? అని ప్రశ్నించారు. ఏబీఎన్ రాధాకృష్ణ పవర్ ప్రాజెక్ట్ వల్ల అడ్డంకులు ఏర్పడి వరదలు వచ్చాయనే దుష్ప్రచారం చేస్తున్నారని, ఎవరి ప్రభుత్వ హయాంలో వాటికి అనుమతులు ఇచ్చారో వైసీపీ నేతలు చెప్పాలన్నారు. జలయజ్ఞం, భూ యజ్ఞం, ఐరన్‌ఓర్ గనులలో చేస్తున్న దోపిడీపై పోరాడుతున్న రాధాకృష్ణను బెదిరించేందుకు పవర్ ప్లాంట్ ఎన్.ఓ.సి. రద్దు చేయాలని నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రయత్నించడం నిజం కాదా? అని ప్రశ్నించారు. 2009లో 25 లక్షల క్యూసెక్కుల వరదనీరు వస్తే నియంత్రించారని విషపు రాతలు రాస్తున్నారని, కృష్ణా బ్యారేజ్ ఏర్పడ్డాక ఏనాడైనా అంతటి వరద వచ్చిందా? అని ప్రశ్నించారు. బుడమేరు కాలువలో 75 వేల క్యూసెక్కుల వరదనీరును తాము నియంత్రించామని, 50 వేల క్యూసెక్కుల వరదనీరును టీడీపీ ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని రోత వ్రాతలు వ్రాస్తున్నారు. వైఎస్‌ఆర్ హయాం (2009)లో బుడమేరుకు 75 వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చిందని నాడు రాసిన జగన్ పత్రికను అడుగుతున్నా..."మీరు ఆరోపిస్తున్న పవర్ ప్లాంట్ అప్పటికే ఉందా ? లేక టీడీపీ హయాంలో కొత్తగా ఇప్పుడు వచ్చిందా?" అధికార యంత్రాంగం, టీడీపీ శ్రేణులు చేరుకోలేని ప్రాంతాలకు దేశంలోనే మొట్టమొదటిసారిగా డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ చేపట్టిన దార్శనికుడు చంద్రబాబని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కొనియాడారని అన్నారు. వరదలకు కారణం గేట్లు ఎత్తడమే అని ఒకసారి, ఎత్తకపోవడమేనని ఇంకోసారి ఇష్టమొచ్చినట్లు ముఖ్యమంత్రిపై సొంత మీడియాలో విష ప్రచారం చేస్తున్నారు. జగన్ నుండి మేము అభినందనలు ఆశించడం లేదు. ప్రజలు మనోధైర్యం కోల్పోయి, భయభ్రాంతులకు గురి అయ్యేలా విమర్శలు చేయకుండా ఉంటే చాలని కోరుకుంటున్నాం. సొంత జిల్లా, అన్ని విధాలా ఆదుకున్న ప్రాంతంలోని అన్నమయ్య డ్యాంకు నష్టం జరిగితే జగన్ పట్టించుకున్నారా? పరదాలు కట్టుకుని డ్యామ్ పర్యటనకు వెళ్లిన జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత ఉందా? అని మండిపడ్డారు. 5 ఏళ్ల పాటు టీడీపీ నేతలను, ప్రతిపక్ష నేతలను వేధించడానికే పోలీసులు పరిమితం అయ్యారు. నేడు అదే పోలీసులు బాధ్యతాయుతంగా వరద బాధితులను, చంటి పిల్లలను కాపాడుతున్నారు. నాటి వైసీపీ ప్రభుత్వం టీడీపీ నేతల ఇళ్లు, గోడలు దూకడానికి, హీరోయిన్ల ఇళ్లలోకి దొరబడి కిడ్నాప్ లు చేసేందుకు, దాచిపెట్టి వేధించేందుకు పోలీసుల్ని వినియోగించింది. 5 ఏళ్ల వైసీపీ పాలన లో రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క ప్రాజెక్ట్ లో అయినా ఒక్క గేట్ నిర్మాణం గానీ, కనీసం గ్రీజు పూసిన పాపాన కాని జగన్మోహన్ రెడ్డి పోలేదు. ఒక్క ప్రాణనష్టం కూడా జరగకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు అహర్నిశలు శ్రమిస్తుంటే.... జగన్మోహన్‌రెడ్డి మాత్రం ఒక్క శవం దొరకక పోతుందా? అని ఎదురు చూస్తున్నారు. హుదుద్ తుఫాన్ అయినా నేటి వరదలైనా.... విపత్తుల నిర్వహణ, సాయంలో దేశానికే రోల్ మోడల్ చంద్రబాబు. విపత్తు సమయంలో ప్రజల్లోకి వచ్చిన సందర్భం మీకు ఒక్కటైనా ఉందా జగన్మోహన్ రెడ్డి? అని బీద రవిచంద్రయాదవ్ నిలదీశారు.



## రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టిసారించండి

◆ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో విత్తనం అందిస్తోంది

◆రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

◆రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

◆చెన్నేకొత్తపల్లిలో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ ప్రారంభం

రాప్తాదు (చైతన్యరథం): వర్షాభావంతో వేరుసెనగ పంట సాగు చేసుకోని రైతులంతా.. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రాప్తాదు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో విత్తనం అందిస్తున్నట్టు తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఇవాళ విత్తన పంపిణీని ఆమె ప్రారంభించారు. వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఆమె రైతులకు స్వయంగా విత్తనాన్ని అందజేశారు. విత్తన నాణ్యతను కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు కరవక చాలా మంది రైతులు వేరుసెనగ విత్తనం సాగు చేయలేదన్నారు. కొంత మంది సాగు చేసినా వర్షాలు లేక ఇది ఎండిపోయిందన్నారు. అందుకే ప్రభుత్వం సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం విత్తనం అందిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు ఉలవలు, పెసలు, జొన్నలు, అలసందలు 80శాతం సబ్సిడీపై ఇస్తోందన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలోని 13 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రతి పంచాయితీలోను విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో42వేల ఎకరాలకు గాను 16వేల ఎకరాలు మాత్రమే పంటలు సాగు చేశారు... తక్కిన 26వేల ఎకరాలకు ఈ ప్రాత్యామ్నాయ విత్తనం ఇచ్చి రైతులకు సహకారం అందిస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో 720 క్వింటాళ్ల అలసంద, 2099 క్వింటాళ్ల పెసలు, 15221 క్వింటాళ్ల ఉలవలు, 225 క్వింటాళ్ల జొన్నలు ఇలా మొత్తం 18వేల 265 క్వింటాళ్ల విత్తనం ప్రభుత్వం సిద్ధంగా ఉంచినట్టు చెప్పారు. వేరుసెనగ సాగు చేయని రైతులకు ఈ విత్తనం ఉపయోగపడుతాయన్నారు. రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని.. అప్పుడే వారికి క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీలు వర్తిస్తాయన్నారు. ఈ సంవత్సరం నుంచి రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి ప్రతి మంగళవారం, బుధవారం అధికారులు ప్రతి పంచాయతీలోను పర్యటించి వారి శాఖల పథకాలను వివరించి పొలాలను సందర్శిస్తారన్నారు. వచ్చే 5సంవత్సరాలలో మండల, జిల్లా స్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ప్రతి సంవత్సరం 15శాతం వారి శాఖల పురోగతిని పెంచేలా చూస్తామని సునీత వివరించారు. రైతుకు ఏ కష్టం వచ్చినా.. ఈ ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందని సునీత అన్నారు.

## బుడమేరును వైసీపీ నేతలు పందికొక్కుల్లా పంచుకున్నారు

◆ఈ దుర్మార్గానికి నువ్వు కారణం కాదా జగన్?

◆మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో పనులు నిలుపుదల చేసి, ఇవాళ వరదలకు కారణమయ్యారు... ఈ దుర్మార్గానికి నువ్వు (జగన్) కారణం కాదా? అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నిలదీశారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ కవులూరు (శాంతి నగర్) వద్ద బుడమేరు కాలువ గండ్లను పూడ్చే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... ఇంత నష్టం జరిగింది నీ తప్పుడు నిర్ణయాల వల్లే కాదా? నీ అహంకార పూరిత నిర్ణయాల వల్లే కాదా? నీ మూర?పు నిర్ణయాల వల్లే కాదా? ప్రజలు ఏం పాపం చేశారని జరిగే పనులను ఆపేశావ్? అంటూ వైసీపీ పార్టీ నేతలు, జగన్, ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి కల్లబొల్లి ఏడుపులు ఏడుస్తూ.. విజయవాడ వచ్చి మాయ మాటలు చెప్తున్నాడన్నారు. బుడమేరు గేట్లు ఎవరో వచ్చి ఎత్తేసి పారిపోయారని..? అని జగన్ ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. విజయవాడ మహానగరంలో బుడమేరు ఛానల్ మొత్తం ఆక్రమణలు చేసి, బిల్డింగులు మీద బిల్డింగులు కట్టి లక్షల రూపాయలకు వైసీపీ నేతలు అమ్మేసారని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో సైకో ప్రభుత్వం వచ్చింది.. పనులు ఆగాయన్నారు. విజయవాడ కరకట్ట గోడలు నువ్వు నిర్మాణం చేశావా? చంద్రబాబు ప్రభుత్వం నాడు 2.3 కిలోమీటర్ల మేర కరకట్ట గోడ నిర్మించింది. వందల కోట్లతో ఆ నిర్మాణం చేపట్టామని గుర్తు చేసారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నేతలు ధర్నాలు చేస్తే మళ్లీ పనులు ప్రారంభించారన్నారు. గత ప్రభుత్వాలు రిటైనింగ్ వాల్ గురించి పట్టించుకోకపోతే చంద్రబాబు శ్రీకారం చుట్టారు. కానీ నువ్వు.. అంతా నేనే కట్టానంటూ సొల్లు కబుర్లు చెబుతావా?" అంటూ ఉమా నిప్పులు చెరిగారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే జిల్లా కలెక్టరేట్ లో బస చేసి యంత్రాంగాన్ని పరుగులు తీయిస్తున్నారని ఉమా వివరించారు. జేసీబీ పైనే 22 కిలోమీటర్లు ప్రయాణం చేసి బాధితులకు ధైర్యం చెప్పారని వెల్లడించారు. బుడమేరు శాశ్వత పరిష్కారానికి సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదని పేర్కొన్నారు.

రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఈరోజు సింగ్ నగర్ మరియు పరిసర ప్రాంతాలు అయినటువంటి పాయకాపురం కండ్రిక గ్రామాల అయినటువంటి వరద ముప్పు ప్రాంతాలకు 10 కేజీల బియ్యం కేజీ కందిపప్పు రెండు కేజీల ఉప్మా రవ్వ కేజీ మినప్పప్పు వంటిసోపులు బట్టల సోపు దుప్పటి బిస్కెట్ ప్యాకెట్స్ టవల్స్ 2000 విలువ చేసే ఇంటింటికి నిత్యవసర వస్తువులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ రాజునేని శ్రీనివాస్, ట్రస్ట్ కోఫౌండర్ శిరీష ట్రస్ట్ కార్యదర్శి రాజునాల రామానాయుడు గారు వై వి రావు గారు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, బొడ్డువరపు రాజలింగం శ్రీ లక్ష్మీ హర హర పుత్ర సేవాసమితి అధ్యక్షులు పరుచూరి రాము పాల్గొనడం జరిగింది.



# లండన్ పారిపోయే దారిలేక బెజవాడలో జగన్ బురద రాజకీయం

◆కోర్టు అనుమతి లేనిదే పాస్‌పోర్ట్ కూడా తీసుకోలేని వ్యక్తి చంద్రబాబుపై విమర్శలా?

◆జగన్ స్వార్థం, ఇసుక మాఫియా, వైసీపీ ఆక్రమణలే రాష్ట్రానికి పెనుశాపం

◆మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి లండన్ పారిపోయే దారిలేక వరదల్లో విలవిల్లాడుతున్న బెజవాడ నగరంలో బురద రాజకీయం చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. నాయకుడంటే ఆపదలో ముందుండి ప్రజలకు అండగా నిలవాలన్న స్ఫూర్తిని కూడా మరిచిపోయి లండన్ విహార యాత్రకు ఏర్పాట్లు చేసుకున్న వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. కోర్టు కేసుల కారణంగా పాస్‌పోర్ట్ సీజ్ అయి ఆ పర్యటనకు వీలు కాకపోవడంతో ఆ విషయం బయటకు రాకుండా విజయవాడ కొచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ రాజకీయం చేయడం సిగ్గుచేటు అని జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. విజయవాడ వరదలు మానవ తప్పిదమని, ప్రభుత్వం సహాయ చర్యలు సరిగా లేవంటూ జగన్, వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారంటూ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగానే ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న అతిపెద్ద విపత్తు జగన్ రెడ్డే అని వ్యాఖ్యానించారు. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి 2014-19 మధ్య చంద్రబాబు తలపెట్టిన, దాదాపు పూర్తి చేసిన ప్రాజెక్టుల్ని నాశనం చేయడం తప్ప జగన్‌రెడ్డి చేసిందేంటని ప్రశ్నించారు. జగన్ ఆ విపరీత పోకడలు, చేసిన పాపాలే ప్రతి జల విపత్తుకు కారణాలుగా నిలిచాయన్నది నిజం కాదా అని నిలదీశారు. 70% పూర్తయిన పోలవరాన్ని, వెలిగొండను అయిదేళ్లు పక్కన పెట్టడం, పట్టిసీమను పట్టించుకోకపోవడం, సాగునీటి ప్రాజెక్టులకు తట్టమట్టి వేయకపోవడం వంటివన్నీ జగన్ చేసిన మానవ తప్పిదాలేనన్నారు. వైసీపీ నేతల ఆక్రమణలు, కాలువ



గట్లపై యథేచ్ఛగా మట్టి తవ్వకాలు, నిషేధిత ప్రాంతాల్లో ఇసుక తవ్వకాల వల్ల ప్రజలు పెద్దఎత్తున నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం విజయవాడ వరదలకు కారణమైన బుడమేరును తీసుకున్నా అయిదేళ్లుగా వైసీపీ నేతలు చేసిన ఆక్రమణలు, కొల్లేరు అనుసంధానం ప్రాజెక్టును అటకెక్కించడం వల్లనే ఇంత తీవ్రమైన ప్రమాదం జరిగిందని... నిజానికి ఈ తప్పిదాలకు విజయవాడ వరద బాధితులకు జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రకాశం బ్యారేజ్ 69 గేట్ ధ్వంసం చేసిన 5 పడవల్లో 4 పడవలపై వైసీపీ రంగులు ఉండడం దేనికి సంకేతమో సమాధానం చెప్పాలన్నారు. విజయవాడ నగర పరిధిలో బుడమేరు ప్రవహిస్తున్న సుమారు 11 కి.మీ. మేర వైసీపీ నేతల కబ్జాల లెక్కలన్నీ త్వరలోనే తేలతాయన్నారు. భవానీపురం, అజిత్ సింగ్ నగర్, అయోధ్య నగర్, పాయకాపురం తదితర ప్రాంతాల్లో ప్రవహించే ఈ కాలువ చుట్టుపక్కల వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జగన్ కబ్జాల చెరవిడిపిస్తామన్నారు. బుడమేరు ఆనుకుని ఉన్న స్థలాలను కబ్జా చేసి, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, అక్రమ లేఅవుట్లు వేసిన గజం రూ.30 వేల నుంచి రూ.50 వేలకు అమ్మింది జగన్‌రెడ్డి మనుషు లేనని... ఈ విషయం జగమెరిగిన సత్యమన్నారు. వీటన్నింటికంటే మించి 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే బుడమేరు ఆధునీకరణ పనులను ఆపేసి కమిషన్ల కోసం కాంట్రాక్టర్‌ను మార్చి 5ఏళ్లు పనులు పూర్తి చేయకపోయినా అతడికి పూర్తి స్థాయి బిల్లులు చెల్లించడాన్ని ఏ తప్పిదం అనాలో కూడా జగన్ చెబితే బావుంటుందన్నారు. 2022లో బుడమేరుకు గండి పడిందని రైతులు మొత్తుకున్నా ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు.

## వరద బాధితులను ఆదుకోవడం మన అందరి సామాజిక బాధ్యత

◆సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

గన్నవరం (చైతన్యరథం): వరదల సమయంలో వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం తో పాటు స్వచ్ఛందసంస్థలు ప్రజా ప్రతినిధులు ఆదుకోవటం అందరి సామాజిక బాధ్యత అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. వరద బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దిశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకటరావు సూచనలతో బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిదులు, గ్రామస్తులు శుక్రవారం ఉదయం రంగయ్య, అప్పారావు పేట గ్రామంలో వరద బాధితుల శిబిరంలో ఉన్న 100 మందికి పూర్తి స్థాయిలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... బాపులపాడు మండలంలోని మెట్ట ప్రాంత గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిదులు, గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయ చర్యలకు చేదోడు, వాదోడుగా ఉండి కానుమోలు, బాపులపాడు, గ్రామాలలో ప్రత్యేక శిబిరాలలో ఉన్న ఓగిరాల, రంగయ్యఅప్పారావు పేట,



రామన్నగూడెం, ఆరుగొలను తదితర గ్రామస్తులకు ఆహార పదార్థాలను అందించటంలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీ నారాయణ, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జున రావు, కనకవల్లి శేషగిరిరావు, మందపాటి రాంబాబు, పుసులూరు పూర్ణ వెంకట ప్రసాద్, మొవ్వా వేణుగోపాల్, మండల టీడిపి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, మండల టిడిపి నాయకులు చలసాని శ్రీనివాసరావు, లింగం శ్రీధర్, కానూరి చంటి, ముల్లంగి బాబూరావు, దోనే అశోక్, వి.ఆర్.ఓ జి.ఝాన్సీ రాణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

◆ఆన్ లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): జిల్లాలో మొట్టమొదటి సారిగా ఈ జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మెగా జాబ్ మేళా బ్రోచర్‌ను హెచ్ ఆర్ %ఒ% కో ప్రతినిధులు మరియు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకున్న ప్రతి యువతకు ఉద్యోగం కల్పించటం లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఇందులో భాగంగా హెచ్ ఆర్ %ఒ% కో కంపెనీ సహకారంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామనీ, విద్యార్హతతో సంబంధం లేని వ్యక్తి దగ్గర నుండి ఉన్నత చదువులు చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కలిపించటమే ఈ మెగా జాబ్ మేళా లక్ష్యమన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనదలచిన నిరుద్యోగులు తమ పేర్లను ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ సూచించారు.ఎన్డీయే కూటమి నేతలు తమ డివిజన్ లలో చదువుకున్న యువతను గుర్తించి, వారిని ఈ మెగా జాబ్ మేళాలో భాగ స్వామ్యం చేయాలన్నారు. ఈ మెగా జాబ్ మేళాకు ఏటువంటి రుసుము వసూలు చేయబడదని, ఇది మొత్తం తాను సొంత ఖర్చులతో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, కోవెలమూడి రవీంద్ర, వనమా నరేంద్ర, చెరుకూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల మట్టి దోపిడీతోనే బుడమేరుకు గండ్లు

◆వైసీపీ నేతలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వరద బాధితుల్ని ఆదుకోవాలి

◆డిమాండ్ చేసిన గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్

గుంటూరు (చైతన్యరథం): వైసీపీ నేతల మట్టి దోపిడీతోనే బుడమేరుకు భారీగా గండ్లు పడ్డాయని నాటి వైసీపీ పాపాలే నేడు విజయవాడ వాసుల్ని వెంటాడుతున్నాయని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదల కారణంగా ముంపుకు గురైన విజయవాడ ప్రాంతాలను తిరిగి గాడిలో పెట్టేందుకు విజయవాడలోనే ప్రజల మధ్య ఉండి నిత్యా శ్రామికుడిలా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నిరంతర పర్యవేక్షణ ఉంది కాబట్టే చరిత్రలో ఎన్నడూ లేనంతగా 11.50 లక్షల క్యూసెక్‌ల వరద వచ్చినప్పటికీ ప్రాణ నష్టం కాకుండా కాపాడగలిగారన్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజల్ని ఆదుకునేందుకు చంద్రబాబు చూపించిన చొరవ మరవలేదన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజల కోసం అర్ధరాత్రి, అపరాత్రి అనికూడా చూడకుండా శ్రమిస్తున్న వ్యక్తి చంద్రబాబు అని ఆయన చిత్రపటానికి టీడీపీ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే వరద ప్రాంతాల్లో నిద్రాహారాలు మాని పర్యటిస్తుంటే... జగన్ రెడ్డి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మొసలి కన్నీరు కారుస్తున్నాడని, వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులకు కనీసం ఒక్క పులిహోర పొట్లం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో బుడమేరును వైసీపీ నేతలు కబ్జాలకు గురిచేశారని అన్నారు. 2014-19 టీడీపీ హయాంలో బుడమేరు ఆధునీకరణకు రూ.464



కోట్లతో టెండర్లు పిలిచి రూ.150 కోట్ల మేర పనులు చేపట్టారని అన్నారు. 37,555 క్యూసెక్‌ల వరద నీటిని కృష్ణానదికి తరలించేలా ప్రణాళికలు నాడు చంద్రబాబు ప్రభుత్వం రూపకల్పన చేసిందని కానీ అనంతరం జగన్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఇష్టం వచ్చినట్టు కాలువ కబ్జా చేసి, వైసీపీ నేతలు అమ్ముకున్నారు. బుడమేరు కుంచించుకుని పోయింది. ఫలితంగానే, ఈ రోజు విజయవాడకు ఈ స్థాయి వరద సంభవించింది. 2020లోనే వైసీపీ బుడమేరు కబ్జాలపై టీడీపీ పోరాడింది. కేవలం ఒక్కచోటే 140 ఎకరాలు కబ్జా చేసి, ఎకరం రూ.45 లక్షలకి జగన్ అమ్ముకున్నాడని ఈ వ్యవహారంపై టీడీపీ నాయకులు పోరాడారని, ఇక వెల్లంపల్లి, మల్లాది విష్ణు లాంటి వారితో కలిసి, జగన్ రెడ్డి బుడమేరు మొత్తాన్ని అమ్మేశాడని మండిపడ్డారు. బుడమేరును అడ్డుపెట్టుకొని వైసీపీ నాయకులు రూ.500 కోట్లు దోచేశారని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల గంగాధర్, కొత్తూరి వెంకట్, మాదాల చిన కొండలరావు, గట్టి శ్రీనివాస్, మల్లెంపూడి శ్రీనివాసరావు, గుడిమెట్ల దయారత్నం, షేక్ చిన్న బాజీ, కె.యం.ఇ హుస్సేన్, బత్తిన శంకర్, వకుళాదేవి, ఇంకొల్లు భగత్, మాదాల శివకొండలరావు, బొబ్బిలి రామారావు, పఠాన్ హుస్మాన్ ఖాన్, ముంజంపల్లి శివకుమార్, రేఖా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో మన్నవ మోహనకృష్ణ ఆపన్న హస్తం

◆ఒకే రోజు లక్ష లీటర్ల మంచి నీటి బాటిళ్లు, భోజనం అందజేత

◆మోహనకృష్ణ ఉదారతను అభినందించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

మంగళగిరి (చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రజలకు ఏకష్టం వచ్చినా ఆదుకునేందుకు ముందుండే మోహనకృష్ణ తన ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరోసారి ఉదారతను చాటుకున్నారు. బాధితుల ఆకలిదప్పికలు తీర్చేందుకు రంగంలో దిగిన ఆయన టీమ్ బుధవారం ఒక్కరోజే లక్ష లీటర్ల మంచినీటి బాటిళ్లను అందించారు. గురువారం సైతం వరదల్లో చిక్కుకున్న వారి ఆకలి తీర్చేందుకు మన్నవ మోహనకృష్ణ స్వయంగా ముంపు ప్రాంతాల్లో పర్యటించి భోజన ప్యాకెట్లు, పాలు అందజేశారు. ఆపత్కాలంలో తన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వరద బాధితులకు అండగా నిలిచిన మోహనకృష్ణను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అభినందించి శాలువాతో సత్కరించారు.





# ముంపు గ్రామాల్లోని పాడి రైతులకు దాణా పంపిణీ

◆మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రైతులకు అందజేసిన టీడీపీ నేతలు

దుగ్గిరాల (చైతన్యరథం): వరదల వల్ల ముంపునకు గురైన గ్రామాల్లోని పశువుల కోసం మంత్రి నారా లోకేష్ యుద్ధ ప్రాతిపదికన దాణా సమకూర్చారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో శుక్రవారం పెదకొండూరు, గొడవర్రు గ్రామాల్లో రెండు టన్నుల దాణాను పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ... వరదల కారణంగా పశువులకు దాణా కొరత రాకుండా ఉండేందుకు పాడిరైతులకు దాణా ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు. ఒక్కొక్క పశువుకు 25 కేజీల దాణా అందించినట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఏనాడు రైతు సమస్యలను అసలు పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, పెదకొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ములుబంటి ధనుంజయ, గొడవర్రు గ్రామ పార్టీ అధ్యక్షులు విశ్వనాథపల్లి శివకుమార్, తోట పిచ్చయ్య, కుంపాటి వెంకటరత్నం, వినోద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# గోశాలల నిర్మాణానికి సహకరిస్తా

◆టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ (చైతన్యరథం): స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, వెటర్నరీ వైద్యులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో గోశాలలు నిర్మించుకోవడానికి రైతులకు అధిక మొత్తంలో అనుమతులు ఇచ్చి గోశాలలు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో పశువుల నివాసం కోసం రైతులు తాటాకు ఆకులతో పాకలు నిర్మించడం జరుగుతుందని దీనివల్ల ప్రతి సంవత్సరం తాటీఆకులు మార్చడానికి ఎక్కువ ఖర్చు పెట్టి రైతుల నష్టపోతున్నారని అదే విధంగా అగ్ని ప్రమాదాల బారిన పడి పశువులు చనిపోతున్నాయని కారణంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గోకులం షెడ్లు జగ్గంపేట నియోజకవర్గంలో అధిక మొత్తంలో నాలుగు మండలాల్లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి శాంక్షన్ తీసుకువస్తానని దీనికి ఎంపీడీవోలు, వెటర్నరీ వైద్యులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది రైతులకు అన్ని విధాలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాలకు సంబంధించి అధికారులు, వెటర్నరీ వైద్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట పట్టణానికి తాగునీరు అందించే హెడ్ వాటర్ వర్క్స్ స్టేషన్ పూర్తిగా వరద నీటితో నిండిపోయింది. అందులోని మోటార్లు, పంపులు



పూర్తిగా దెబ్బతినడంతో మంచినీటి సరఫరాకు పూర్తి ఆటంకం ఏర్పడిందది. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హెడ్ వాటర్ వర్క్స్ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి అధికారులతో మాట్లాడారు. వరదలకు పూర్తిగా దెబ్బతిన్న మోటార్లు ఇతర సామాగ్రిని బయటకు తీసి వాటి స్థానంలో కొత్తవాటిని అమర్చే పనులు వేగవంతం చేయాలని అధికారులు ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ గట్టీడి దుర్గాప్రసాద్ మరియు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# లంక గ్రామాల్లో పర్యటించిన నక్కా ఆనందబాబు

◆ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని భరోసా

వేమూరు (చైతన్యరథం): కొల్లూరు మండలం భట్టిప్రోలు మండలంలోని లంక గ్రామాలైన ఓలేరు, పల్లపాలెం, దోనేపూడి, తోకలవానిపాలెం, తురకపాలెం, కృష్ణనగర్ లో టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా లంక గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంతటి వరద ఎప్పుడు చూడలేదని, లంక గ్రామాల్లో ప్రజలు ఒక విలయాన్ని చూశారని అన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం జరిగిన తర్వాత ఇలాంటి వరద ఎప్పుడు చూడలేదని, వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో లంక గ్రామాల్ని వరద పూర్తిగా ముంచేసిందన్నారు. లంక గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలోనే ఉండిపోయారని, ఇప్పుడిప్పుడే వరద తగ్గుతున్న నేపథ్యంలో సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్నామన్నారు. వరద రాకముందే జాగ్రత్త చర్యగా అధికారులు అందరినీ అప్రమత్తం చేయడం జరిగిందని, వరద సమయంలో కూడా ప్రజలకు ఆహారం, వాటర్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. వరద తగ్గడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, శానిటేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా గ్రామాల్లో శు



భ్రపరిచే దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. విజయవాడ వరదల్లో ప్రజలకు అండగా నిలబడి... వరదల్లో చిక్కుక్కున్న వారికి సాయం చేస్తున్నారని అన్నారు. రైతులు పూర్తిగా పంటలు నష్టపోయారని, నీళ్లు తగ్గగానే పంట నష్టం అంచనాలు సిద్ధం చేసి రైతులకు సాయం అందిస్తామన్నారు. ప్రజంతా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అండగా ఉంటుందని నక్కా ఆనందబాబు హామీ ఇచ్చారు.

# వరద బాధితుల సహాయార్థం రూ.50 వేల విరాళం

మైలవరం (చైతన్యరథం): మైలవరం నియోజకవర్గం ఇటీవల కురిసిన వర్షాలు దాటికి అతలాకుతలమైన సంగతి తెలిసిందే. ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. భారీగా నష్టం వాటిల్లింది. దీనిపై తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ మహాకూటమి నేతలు మానవతా దృక్పథంతో స్పందిస్తున్నారు. వారికి తోచిన ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నారు. గత ఐదు రోజులుగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పిలుపుమేరకు ఆయనతో పాటే ఉంటూ వరద బాధితులకు విస్తృతంగా సేవలందిస్తున్న గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) వరద బాధితుల సహాయార్థం రూ.50 వేల ఆర్థికసాయాన్ని గొల్లపూడిలోని ఎమ్మెల్యే గారి కార్యాలయంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదుకి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా)ని ప్రత్యేకంగా అభినందించారు.

కన్నా మాట్లాడుతూ గత ఆరు రోజులుగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వరద నీటిలో, జోరువానలో తడుస్తూ వరద



బాధితులకు అన్ని విధాలుగా సేవలు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేస్ఫూర్తితో తను కూడా వరద బాధితుల సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. వరద బాధిత కుటుంబాల సహాయార్థం అందరూ మానవత్వంతో సాయం అందించాలని కన్నా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైలవరం ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి నాగమల్లేశ్వరరావు, దొండపాటి వినయ్ కుమార్ , గూడపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద శాపమైతే.. వరం చంద్రబాబు

◆4వ డివిజన్‌లో వరద నీటిని దగ్గర ఉండి తోడించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరద బాధితులకు కావాల్సిన సహాయ కార్యక్రమాలను చేపడుతూ వారికి రక్షణగా నిలుస్తున్నారని, విజయవాడకు వరద శాపంగా మారితే ఇటువంటి పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజలకు వరమని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ వెంకటేశ్వరనగర్ తో పాటు పలు ఏరియాలలో అపార్ట్మెంట్ సెల్లార్లో నీల్వ ఉన్న వరద నీటిని ఫైర్ ఇంజన్ల సహాయంతో తొలగించే కార్యక్రమం శుక్రవారం ఉదయం చేపట్టారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఫైర్ డీజీపీ మాదిరెడ్డి ప్రతాప్ దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎంత త్వరగా ఆ సమస్య నుంచి ప్రజలను బయటకు తీసుకువస్తారనేది ఆ పాలకుల సమర్థతపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకున్న సమర్థత, అనుభవంతో వరదల నుంచి బాధితులను అన్ని రకాలుగా అండగా ఉంటూ వారి సమస్యలను తొలగిస్తున్నారన్నారు. ఇప్పుడు ఫైర్ ఇంజన్ల సహాయంలో ఇంటి సెల్లార్లల్లో ఉన్న వరద నీటిని సైతం తొలగించి వారికి తమ ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. గతంలో కంటే మెరుగ్గా క్లీనింగ్ చేసి వారికి అప్పగిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలను అధికారులతో పంచుకుని వారితో పనులు చేయిస్తున్నారని చెప్పారు. 200 సంవత్సరాల్లో ఎన్నడూ చూడని వరదను సైతం చంద్రబాబునాయుడు తనకున్న మేధాశక్తితో ప్రజలకు ఇబ్బంది



మృతుల కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్

లేకుండా చూశారన్నాడన్నారు. చంద్రబాబునాయుడుపై అబద్ధాలు ప్రచారం చేద్దామని జగన్మోహన్ రెడ్డి అనుకుంటున్నారని అన్నారు. 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో అబద్ధాలు ప్రచారం చేసి గెలిచాడని, ప్రజలు వాస్తవాలను గ్రహించి 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో చిత్తుగా జగన్మోహన్రెడ్డిని ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒంటి చేత్తో రాష్ట్ర ప్రజలందరిని కాపాడుతూ రక్షణగా నిలుస్తున్నాడని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఫైర్ సిబ్బంది కూడా చక్కగా ఇంటి పరిసరాలను శుభ్రం చేస్తున్నారని వారి సేవలను గద్దె రామమోహన్ అభినందించారు. స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు చొరవ తీసుకుని ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తిసాంబశివరావు, పటమట ఫైర్ ఆఫీసర్ నరేష్, ముమ్మనేని ప్రసాద్, రామకృష్ణారావు, కొల్లి వెంకటరమణ, ఘట్టమనేని నరసింహారావు, లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ కిషోర్, పి. ఆర్. జాన్ తదితరులు కాలనీల పెద్దలు ఉన్నారు.